# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209



వరంగల్ సంపుటి : 2 సంచిక : 149 ఆదివారం 30 - 06 - 2024 పేజీలు : 08 వెల : 5


కాంగ్రెస్ సీనియర్ నేత

# డిఎస్ కన్నుమూత

- ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస
- నిజామాబాద్‌కు భౌతిక కాయం తరలింపు
- నేడు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు



హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ కన్నుమూశారు. గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న డీఎస్.. శనివారం తెల్లవారుజామున 3 గంటలకు తుదిశ్వాస విడిచారు.దీంతో బంజారా హిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఆయన స్వగృహానికి భౌతికకాయాన్ని తరలించారు. మధ్యాహ్నం 2 గంటల వరకు పార్టీ నాయకులు, అభిమానులు, ప్రజల సందర్శనార్థం ఉంచనున్నారు. అనంతరం నిజామాబాద్ పట్టణానికి తరలిస్తారు. ఆదివారం మధ్యాహ్నంఆయన సొంత నియోజకవర్గమైన ఇందూరు పట్టణంలో అధికార లాంఛనాలతో అంత్య క్రియలు నిర్వహిస్తారు. ఇదే విషయాన్ని కుటుంబ సభ్యులు కూడా వెల్లడించారు.పార్లమెంట్ సమావే శాల నేపథ్యంలో ఢిల్లీలో ఉన్న ఆయన కుమారుడు, నిజామాబాద్ ఎంపీ అర్వింద్ మధ్యాహ్నానికి హైదరా బాద్ చేరుకున్నారు. అనంతరం డీఎస్ భౌతిక కాయా న్ని ప్రజలు, అభిమానుల సందర్శనార్థం నిజామా బాద్‌కు తరలించున్నారు. డీఎస్ మృతిపట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకు న్నారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తంచేశారు. మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వీ హనుమంతరావు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. డీఎస్ భౌతికకాయానికి నివాళులర్పించారు. బిఆర్ఎస్ నేత కెటిఆర్, తదితరులు డిఎస్ ఇంటికి వెళ్లి నివాళి అర్పించారు.

హెరిటేజ్ సిటీగా

# వరంగల్ అభివృద్ధి

- వెంటనే ప్రణాళికలు సిద్ధం చేయండి
- ఔటర్ రింగ్ రోడ్డుకు ప్రతిపాదనలు
- వరంగల్ పర్యటనలో అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష




వరంగల్,జూన్29తెలంగాణ ముచ్చట్లు : వరంగల్ అభివృద్ధికి సహకారం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, హైదరాబాద్‌తో సమానంగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. వరంగల్ పర్యటనలో ఉన్న ఆయన నగర అభివృద్ధిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. హెరిటేజ్ సిటీగా తీర్చిదిద్దటానికి ప్రణాళిక రూపొందించాలన్నారు. ఇన్నర్, ఔటర్ రింగ్‌రోడ్డుకు భూసేకరణ పూర్తి చేయాలని, దానికి అవసరమైన నిధుల వివరాలు ప్రభుత్వానికి అందించాలని ఆదేశించారు. హైవేలను అనుసంధానిస్తూ వరంగల్ ఔటర్ రింగ్‌రోడ్డు ఉండేలా చూడాలన్నారు. ఓఆర్ఆర్ నుంచి

2లో



కొండగట్టును దర్శించుకున్న

# పవన్ కళ్యాణ్

- ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన డిప్యూటీ సిఎం
- దారిపొడవునా అభిమానుల నీరాజనాలు



కొండగట్టు,తెలంగాణ ముచ్చట్లు : ఏపీ ఉప ముఖ్య మంత్రి, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవన్‌ను చూసేందుకు భారీ సంఖ్యలో స్థానికులు ఆలయానికి తరలివచ్చారు. శనివారం ఉదయం హైదరాబాద్ నుంచి బయలు దేరిన పవన్‌కు.. మార్గమధ్యలో ప్రజలు ఘన స్వాగతం పలికారు. తుర్కపల్లి క్రాస్ రోడ్స్ వద్ద జనసేన నాయకులు గజమాలతో ఆయనను సత్కరించారు. పవన్ రాక నేపథ్యంలో.. జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. హైదరాబాద్‌లోని

2లో



ఆదిలాబాద్ మాజీ ఎంపి

# రామేశ్ రాథోడ్ మృతి

ఆదిలాబాద్, తెలంగాణ ముచ్చట్లు : ఆదిలాబాద్ మాజీ ఎంపీ రమేష్ రాథోడ్(59) కన్నుమూశారు. శుక్రవారం అర్ధరాత్రి ఉట్నూర్‌లోని తన నివాసంలో అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు జిల్లా కేంద్రం లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తీసుకువస్తుండగా.. మార్గమధ్యంలో ఇచ్చోడ వద్ద తుది శ్వాస విడిచారు. ఆయన భౌతికకాయాన్ని ఉట్నూర్‌కు తరలించారు.

2లో

# కాంగ్రెస్ అభివృద్ధిలో కీలక భూమిక

- రాజకీయాల్లో ప్రత్యేక ముద్ర వేసిన నేత
- డిఎస్ మృతికి సిఎం రేవంత్ సంతాపం






హైదరాబాద్,జూన్29తెలంగాణ ముచ్చట్లు : కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ మృతిపట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తంచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షునిగా పనిచేసిన డీఎస్.. కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీకి ఆయన విశిష్ట సేవలను అందించారన్నారు. సామాన్య స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన డీఎస్ రాజకీయ నేతలెందరికో ఆదర్శంగా నిలిచారని స్మరించుకున్నారు. తెలంగాణ ఉద్యమ సందర్భంలోనూ, కాంగ్రెస్ రాజకీయ ప్రస్థానంలో ఆయన తన ప్రత్యేక ముద్రను చాటుకున్నారని గుర్తుచేసుకున్నారు. డీ శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

2లో

శంషాబాద్‌లో అమెరికన్ డాలర్లు

# స్వాధీనం

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : శంషాబాద్ విమానాశ్రయంలో విదేశీ కరెన్సీ డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ డీఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఓ విదేశీ ప్రయాణికుడి నుంచి రూ. 67.11 లక్షలు విలువైన అమెరికన్ డాలర్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సమాచారం అందుకున్న ఆఫీఎ స్లీత్‌లు దుబాయ్‌కి వెళ్లే ప్రయాణికుడిని విమానాశ్రయంలో ఆపి, బ్యాగేజీని తనిఖీ చేశారు. సదరు ప్రయాణికుడు అక్రమంగా దేశం నుంచి తరలించేందుకు ప్రయత్నిస్తున్న రూ.67,11,250కి సమానమైన అమెరికన్ డాలర్లను అధికారులు గుర్తించారు. కస్టమ్స్ చట్టం

2లో

# నేడు నిజామాబాద్‌లో డిఎస్ అంత్యక్రియలు

## హాజు కానున్న సిఎం రేవంత్, మంత్రులు

నిజామాబాద్, తెలంగాణ ముచ్చట్లు : కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ అంత్యక్రియలకు ఆదివారం సిఎం రేవంత్ సహా కాంగ్రెస్ ప్రముఖులు హాజరు కానున్నారు. ఆయనఅంత్యక్రియలకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నది. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీనివాస్.. తెల్లవారు జామున 3.30 గంటలకు తుదిశ్వాస విడిచారు. అయితే కాంగ్రెస్ సంప్రదాయం ప్రకారం పీసీసీ మాజీచీఫ్‌డీఎస్‌పార్థీవదేహంపైపార్టీ కండువా,జెండా కప్పి కాంగ్రెస్ నేతలు గౌరవించారు. డీఎస్ పార్థివ దేహంపై కాంగ్రెస్ కండువా కప్పగానే డీఎస్ చివరి కోరిక తీరిందని ఆయన స్నేహితులు చెబుతున్నారు. కాగా.. డీఎస్‌కు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించేలా తగిన ఏర్పాట్లు చేయాలని సీఎస్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆదివారం నిజామాబాద్‌లో డీశ్రీనివాస్‌అంత్యక్రియలు నిర్వహించనున్నారు.నిజామాబాద్ బైపాస్ రోడ్డులోనిసొంతస్థలంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు డీఎస్ పెద్ద కుమారుడు, నిజామాబాద్ మాజీ మేయర్ సంజయ్ తెలిపారు. డీఎస్ అంత్యక్రియల్లో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు. నిజామాబాద్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రానున్నారు. ఈ మేరకు సీఎం కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది.

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక
ఆదివారం 30 -06- 2024


# సంపాదకీయం

## పార్లమెంట్ స్తంభన కాదు..చర్చ సాగాలి !

పార్లమెంటులో ప్రజల సమస్యలపై చర్చ సాగాల్సిందే. చర్చకు విపక్షాలు పట్టుబట్టాల్సిందే. చర్చలకు ప్రభుత్వం సహేతుకంగా సమాధానం ఇవ్వాల్సిందే. ఇటీవల నీట్ పరీక్షలపై దుమారం చెలరేగింది. పేపర్ లీకేజీ వ్యవహారం చూస్తుంటే ఇదంతా కొందరు ఆడిన డ్రామాగా కనిపిస్తోంది. లక్షలాదిమంది విద్యార్థులను మోసం చేసి..కొందరు తమ స్వార్థం కోసం పేపర్ లీక్ చేశారని అర్థం అయ్యింది. దీనిపై చర్చించాలని లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ పట్టుబట్టారు. ఆయన పట్టుబట్టడం..వాయిదా తీర్మానాన్ని స్పీకర్ తిరస్కరించడం జరిగింది. పార్లమెంట్ వాయిదా పడడంతో ఒకరోజు పార్లమెంట్ వృధా అయ్యింది. ప్రధాన ప్రతిపక్షం సమస్యలను ప్రస్తావించే క్రమంలో రూల్ పొజిషన్ కూడా స్టడీ చేయాలి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం ఆమోదించడం అవసరం. దీనిపై చర్చ జరుగుతుంది. ఈ చర్చలో నీట్‌పైనా చర్చించే అవకాశం ఉంటుంది. విపక్షం ఈ సందర్భంగా నీట్ అంశాన్ని ఉపయోగించుకుని ఉండాల్సింది. కానీ చర్చకు పట్టుబట్టడంతో పార్లమెంట్ ఉభయసభలు వాయిదా పడ్డాయి. పార్లమెంట్ స్తంభించిందన్న వార్తలు వచ్చాయి. దీంతో ఈ సమస్య ఆ ఒక్కరోజుతోనే ముగిసింది. కానీ చర్చ సాగివుంటే నిజాలు బయటకు వచ్చేవి. నిజానికి అనేక అంశాలు గత పదేళ్లుగా నానుతున్నాయి. వీటన్నింటిని చర్చించే సత్తా కలిగిన విపక్షం ఇప్పుడు లోక్‌సభలో ఉంది. పార్లమెంట్ సమావేశాలు నిముషం కూడా వృధా కాకుండా చూస్తూనే.. చర్చకు తెరలేపాలి. పార్లమెంట్‌ను స్తంభింప చేయడం, వాకౌట్లు చేయడం పాతపద్దతి. రూల్ పొజిషన్ మేరకు నోటీసులు ఇచ్చి చర్చ చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలో విపక్షం వ్యూహాత్మకంగా అడుగులు వేయాలి. అప్పుడే సమస్యల వ్యవహారం ప్రజల ముందుకు వస్తుంది. పార్లమెంటులో పాలకుల దుర్నీతిని ఎండగట్టేందుకు వ్యూహం కూడా కావాలి. అధికారపక్షం పార్లమెంట్ వాయిదానే కోరుకుంటుంది. ఇది గమనించాల్సి ఉంది. నీట్ పరీక్షల్లో అవకతవకలపై పార్లమెంటు ఉభయసభలు శుక్రవారం దద్దరిల్లాయి. నీట్‌పై సమగ్ర చర్చను చేపట్టాలన్న తమ డిమాండ్‌కు అధికారపక్షం అంగీకరించకపోవటంతో ప్రతిపక్ష ఎంపీలు నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై తొలుత చర్చిద్దామని, ఆ సందర్భంగా నీట్‌పైనా చర్చ జరపవచ్చన్న ప్రభుత్వ సూచనకు విపక్షాలు అంగీకరించలేదు. దీంతో ఉభయసభల్లో ప్రతిష్టంభన నెలకొంది. ఫలితంగా పలుమార్లు వాయిదా పడ్డాయి. ఉదయం లోక్‌సభ సమావేశం కాగానే.. నీట్‌తోపాటు ఇతర పరీక్షల ప్రశ్నాపత్రాలు లీకైన ఘటనలపై చర్చను కోరుతూ కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఇతర కార్యకలాపాలను రద్దు చేసి పేపర్ లీకేజీలపై చర్చను చేపడదామని విపక్ష ఎంపీలు డిమాండ్ చేశారు. దీనిపై స్పీకర్ ఓం బిర్లా స్పందిస్తూ.. ఇటీవల దివంగతులైన 13 మంది మాజీ ఎంపీలకు తొలుత నివాళి అర్పిద్దామన్నారు. నివాళి ముగియగానే విపక్ష ఎంపీలు మళ్లీ తమ డిమాండ్‌ను కొనసాగించారు. నీట్ చాలా ముఖ్యమైన అంశమని, దానిపై చర్చ అవసరమని ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. అయితే, రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరపాలని ఇప్పటికే నిర్ణయించామని, ఆ చర్చలోనే అన్ని అంశాలనూ లేవనెత్తవచ్చని, తగిన సమయం ఇస్తానని స్పీకర్ చెప్పారు. దీనిని అవకాశంగా తీసుకుని నీట్‌పై చర్చ చేసివుంటే లక్ష్యం నెరవేరేది. కానీ ఈ అవకాశాన్ని విపక్షం వృధా చేసుకుంది. సభలో ప్రతిష్టంభన నేపథ్యంలో స్పీకర్ సభను సోమవారానికి వాయిదా వేశారు. రాజ్యసభలోనూ ఇటువంటి గందరగోళమే నెలకొంది. రాష్ట్రపతి ప్రసంగంపై చర్చను పక్కనపెట్టి, ముందుగా నీట్‌పై చర్చిద్దామని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఇలా చేయడం విపక్షానికి తగిన పనికాదు. విపక్షం తమ పంతం నెరవేరిందని, సభ వాయిదా పడిందని అనుకుంటే పప్పులో కాలేసినట్లే. గతంలో లాగా ప్రతిష్ఠంభన కార్యక్రమాలతో ప్రజల సమస్యలకు పరిష్కారం దొరకదు. చర్చలు జరిపి ప్రభుత్వం దిగివచ్చేలా చేయాలి. నిజానికి దేశం ఇప్పుడు అనేకానేక సమస్యలు ఎదుర్కొంటోంది. గత పదేళ్లుగా మసిపూసి మారేడుగాయ చేశారు. రూపాయి విలువ రోజురోజుకూ పతనం అవుతోంది. దేశంలో ఆర్థిక దుస్థితిని పరిశీలించి అడ్డుకట్ట వేసే చర్యలు కానరావడం లేదు. ధరలు మోత మోగిస్తున్నాయి. సగటు కుటుంబానికి నెలకు 50వేలు లేనిదే పూట గడవలేని దుస్థితి నెలకొంది. జీఎస్టీలు తగ్గించడం, ఇన్‌కమ్ టాక్స్ పరిమితి పెంచడం, ఉపాధి రంగాలను బలోపేతం చేయడం వంటి అత్యవసర చర్యలపై కేంద్ర,రాష్ట్రాలు దృష్టి సారించడం లేదు. ఆర్థికంగా దేశాన్ని బలోపేతం చేసే చర్యలపై మోడీ ప్రభుత్వం పెద్దగా పట్టించుకోవడంలేదు. కార్పోరేట్లకు అండగా నిలవడం తప్ప ప్రజలకు అండగా ఉండే చర్యలు కానరావడం లేదు. ప్రజలను కష్టాల కొలిమిలోంచి బయటపడేసే చర్యలు కానరా వడం లేదు.పేదలు మరింత పేదలుగా మారారు.



## ఎస్సైలు గా పదోన్నతి పొందిన పోలీస్ అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లోని వివిధ పోలీస్ స్టేషన్లలో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏఎస్సై) గా భాధ్యతలు నిర్వహిస్తూ....ఎస్సైలుగా పదోన్నతి పొందిన కట్టా సుబ్బారావు, జి భీమా, విష్ణు మూర్తి, కే సుబ్బారావు లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## నాన్నా ఎప్పటికీ నీవే నా హీరో

### భావోద్వేగానికి గురైన ఎంపి అర్వింద్

హైదరాబాద్,జూన్29 : తండ్రి డిఎస్ తన నిజజీవిత హీరో అని ఆయన కుమారుడు, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ భావోద్వేగానికి లోనయ్యారు. నాన్న నువ్వు ఎప్పటికీ నాతోనే ఉంటావు.. ఎప్పటికీ నాలోనే ఉంటావంటూ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. 'అన్నా.. అంటే నేనున్నా అని.. ఏ ఆపదలో అయినా ఆదుకునే శీనన్న ఇక లేరు. ఐ విల్ మిస్ యూ డాడీ!.. నా తండ్రి, నా గురువు అన్నీ మా నాన్నే. ఎదురొడ్డు, పోరాడు, భయపడకు అని నేర్పింది మా నాన్నే. ప్రజలను ప్రేమించు, ప్రజల కొరకే జీవించు అని చెప్పింది మా నాన్నే. నాన్నా..! నువ్వు ఎప్పటికీ నాతోనే ఉంటావు. ఎప్పటికీ నా లోనే ఉంటావు' అంటూ పోస్ట్ చేశారు.1948 సెప్టెంబర్ 27న నిజామాబాద్‌లో జన్మించిన డీఎస్.. నిజాం కాలేజీలో డిగ్రీ పూర్తిచేశారు. విద్యార్థి సంఘ నాయకుడిగా రాజకీయాల్లోకి వచ్చారు. ఎన్ఎస్‌యూఐ, యువజన కాంగ్రెస్‌లో పనిచేశారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. తొలిసారిగా 1989లో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నికల బరిలో దిగిన ఆయన.. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో గెలుపొందారు. అనంతరం 2004, 2009 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించారు. 1989 నుంచి 1994 వరకు గ్రామీణాభివృద్ధి, ఐ అండ్ పీఆర్ మంత్రిగా, 2004 నుంచి 2008 వరకు ఉన్నతవిద్య, అర్బన్ లాండ్ సీలింగ్ శాఖ మంత్రిగా పనిచేశారు. 2004లో అప్పటి టీఆర్ఎస్‌తో పొత్తుకుదుర్చుకోవడంలో కీలకపాత్ర పోషించారు. 2013 నుంచి 2015 మధ్య ఎమ్మెల్సీగా సేవలందించారు. తెలంగాణ ఆవిర్భావంత తర్వాత మండలి విపక్ష నేతగా పనిచేశారు. రెండోసారి ఎమ్మెల్సీగా అవకాశం రాకపోవడంతో 2015లో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. అనంతరం బీఆర్ఎస్‌లో చేరారు. రాష్ట్ర ప్రభుత్వ అంతర్ రాష్ట్ర వ్యవహారాల సలహాదారుగా పనిచేశారు. 2016 నుంచి 2022 వరకు బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారు. అయితే బీఆర్ఎస్‌తో విభేదించిన ఆయన తన పదవీ కాలం ముగిసే వరకు పార్టీకి దూరంగా ఉన్నారు. అనంతరం ఆ పార్టీకి రాజీనామాచేసి సొంతగూటికి చేరారు. అయితే మరోవైపు అనారోగ్య సమస్యలతో డీఎస్ ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు.

## శంషాబాద్‌లో అమెరికన్ డాలర్లు స్వాధీనం

1962 నిబంధనల ప్రకారం విదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకుని, ప్రయాణికుడిని అరెస్టు చేస్తారు. . దీని వెనుక ఉన్న నెట్‌వర్క్‌ను గుర్తించేందుకు తదుపరి ఇన్వెస్టిగేషన్ కొనసాగిస్తున్నారు.

## కొండగట్టును దర్శించుకున్న పవన్ కళ్యాణ్

తన నివాసం నుంచి రోడ్డుమార్గంలో శనివారం ఉదయం ఆయన కొండగట్టుకు బయల్దేరారు. ఈ సందర్భంగా ఆయనకు దారి పొడవునా అభిమానులు ఘనస్వాగతం పలికారు. ముందుగా హైదరాబాద్ శివారులోని తుర్కపల్లిలో పవన్ కల్యాణ్‌ను చూసేందుకు భారీగా తరలివచ్చారు. తుర్కపల్లి నుంచి బయల్దేరిన తర్వాత సిద్దిపేట జిల్లా ములుగు మండలం వంటిమామిడి వద్ద కూడా జనసేన అధినేతకు ఘన స్వాగతం లభించింది. అక్కడ పవన్ కల్యాణ్‌ను గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అభిమానులు అందించిన వీరఖడ్గంతో ఆయన ఫొటోలకు పోజులిచ్చారు. అనంతరం అభిమానులకు అభివాదం చేసుకుంటూ కొండగట్టుకు బయల్దేరి వచ్చారు. ఏపీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించడంతో పవన్ కల్యాణ్ వారాహి అమ్మవారి దీక్షను చేపట్టారు. 11 రోజుల పాటు నిష్టతో ఈ దీక్షను పాటించనున్నారు. ఈ క్రమంలోనే తమ ఇలవేల్పు అయిన కొండగట్టు ఆంజనేయ స్వామిని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా, గత ఏడాది ఎన్నికలకు ముందు ప్రచారం మొదలుపెట్టిన పవన్ కల్యాణ్.. తన వారాహి ప్రచార రథానికి కొండగట్టులోనే ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం వారాహి విజయయాత్రను నిర్వహించారు.

## కాంగ్రెస్ అభివృద్ధిలో కీలక భూమిక

కాంగ్రెస్ పార్టీ భావజాలాన్ని తెలుగు రాష్ట్రాల్లో విస్తరింప జేసిన కీలక నేతల్లో డీ.శ్రీనివాస్ ఒకరని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. డీఎస్ మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. పీసీసీ అధ్యక్షుడిగా డీఎస్ సేవలు గుర్తు చేసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్?, వారి కుటుంబసభ్యులకు భగవంతుడి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షునిగా పని చేసిన డీఎస్ కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుర్తుచేసుకున్నారు. సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీకి ఆయన విశిష్ట సేవలను అందించారని అభిప్రాయపడ్డారు. సామాన్య స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన డీఎస్ రాజకీయ నేతలెందరికో ఆదర్శంగా నిలిచారని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. డీఎస్ మృతిపట్ల మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, సీతక్క, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహా, కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సంతాపం వ్యక్తంచేశారు. డీఎస్ పార్థివదేహానికి మాజీ ఎంపీ వి.హనుమంతరావు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి నివాళులు అర్పించారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి డి.శ్రీనివాస్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని, డీఎస్ గొప్ప నాయకునిగా ఎదిగారని కొనియాడారు. సామాన్య స్థాయి నుంచి పీసీసీ అధ్యక్షుడు, మంత్రిగా పని చేసే స్థాయికి ఆయన ఎదిగారని గుర్తు చేశారు. డీఎస్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని భగవంతుడిని ప్రార్టిస్తున్నట్లు సుఖేందర్ రెడ్డి తెలిపారు. సీనియర్ నేత, మాజీ మంత్రి డీ.శ్రీనివాస్ మృతిపట్ల కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విచారం వ్యక్తంచేశారు. వారి సుదీర్ఘ రాజకీయ జీవితంలో ప్రజాసేవకు అంకితమయ్యారని చెప్పారు. 2004-2009లో అసెంబ్లీలో వారందించిన ప్రోత్సాహం మరువలేనిదన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాని, బీజేపీ ఎంపీ అరవింద్, ఇతర కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆదివారం ఉయదం నిజామబాద్‌లో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ అధికార లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దానికి సంబంధించిన ఏర్పాట్లు చేయడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీచేశారు.

## ఆదిలాబాద్ మాజీ ఎంపి రామేశ్ రాథోడ్ మృతి

రమేష్ రాథోడ్ మృతి పట్ల పలువురు నేతలు సంతాపం ప్రకటించారు. తెదేపా తరఫున 1999లో ఖానాపూర్ ఎమ్మెల్యేగా రమేష్ రాథోడ్ ఎన్నికయ్యారు. 2009లో ఆ పార్టీ నుంచి ఆదిలాబాద్ ఎంపీగా గెలుపొందారు. తెలంగాణ ఉద్యమంలో భాగంగా తెదేపా నుంచి భారాసలో చేరారు. అనంతర పరిణామాల్లో కాంగ్రెస్‌లో చేరి 2019లో ఎంపీగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత భాజపాలోకి వెళ్లారు. ఎంపీ టికెట్ కోసం ప్రయత్నించారు. ఆయన వయస్సు 58 సంవత్సరాలు. శనివారం ఉదయం ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ తరలిస్తుండగా.. మార్గమధ్యంలో ఆయన మరణించారు. శుక్రవారం రాత్రి రమేష్ రాథోడ్ అనారోగ్యానికి గురయ్యారు. దీంతో కుటుంబ సభ్యులు స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి ఆయన్ని తరలించారు. అయితే శనివారం ఉదయం మెరుగైన వైద్య చికిత్స కోసం కుటుంబ సభ్యులు ఆయన్ని హైదరాబాద్‌కు తరలించారు. ఆ క్రమంలో ఆయన మృతి చెందారు. ఖానాపూర్ ఎమ్మెల్యేగా, జిల్లా పరిషత్ చైర్మన్‌గానే కాకుండా లోక్‌సభ సభ్యుడిగా రమేష్ రాథోడ్ పని చేశారు. తెలుగుదేశం, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల్లో రమేశ్ రాథోడ్ కీలక నేతగా పని చేశారు. ఆయన స్వస్థలం నార్నూర్ మండలం తాడిహాత్నూర్. రాతోడ్ మృతికి సిఎం రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. ఆయన మృతి తెలంగాణకు తీరని లోటని అన్నారు. నిబద్దత కలిగిన రాజకీయ నేత అని అన్నారు. మాజీ ఎంపీ, బీజేపీ సీనియర్ నాయకుడు రమేశ్ రాథోడ్ మృతిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దిగ్భాం÷-రతి వ్యక్తం చేశారు. రమేశ్ రాథోడ్ బీజేపీలో క్రియాశీలకంగా పనిచేశారన్నారు. మొన్నటి అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లోనూ చాలా ఉత్సాహంగా పార్టీకోసం కష్టపడ్డారని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలోనూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కీలకంగా వ్యవహరించారని చెప్పారు. జడ్పీటీసీగా ప్రస్థానం ప్రారంభించి.. జడ్పీచైర్మన్‌గా, ఎమ్మెల్యేగా, ఎంపీగా నిరంతరం ప్రజలతో గడపడానికే ఇష్టపడే వారన్నారు. ఎప్పుడూ నవ్వుతూ మాట్లాడే.. రమేశ్ రాథోడ్ ఇకలేడనే వార్త బాధాకరమన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన మిథి పార్టీకి తీరని లోటని బిజెపి ఎంపి లక్ష్మణ్, మంత్రి బండి సంజయ్ అన్నారు. ఇది దిగ్భ్రాంతి కలిగించే విషయమని అన్నారు.

## హెరిటేజ్ సిటీగా వరంగల్ అభివృద్ది

టెక్స్‌టైల్ పార్కును అనుసంధానించాలని చెప్పారు. స్మార్ట్‌సిటీలో భాగంగా భూగర్భ డ్రైనేజీ అభివృద్ధి చేయాలని, నాలాలు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని సూచించిన ఆయన.. డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. హెరిటేజ్ సిటీగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హన్మకొండ కలెక్టరేట్‌లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు అభివృద్ధి పనుల పురోగతి, చేపట్టాల్సిన పనులపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సీఎం సమీక్షిస్తున్నారు. నగరాభివృద్ధికి సంబంధించి ఇన్‌చార్జి మంత్రి ప్రతీ 20రోజులకోసారి సమీక్ష నిర్వహించాలని అన్నారు. మామునూరు ఎయిర్ పోర్ట్‌పై సైతం సమీక్షించారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖలతో పాటు సీఎస్ శాంతికుమారి,డీజీపీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ హైదరాబాద్‌తో సమానంగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలన్నారు. ఇన్నర్, ఔటర్‌రింగ్ రోడ్డుకు సంబంధించి భూసేకరణ పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణకు అవసరమయ్యే నిధులకు సంబంధించి పూర్తి వివరాలు అందించాలని ఆదేశించారు. నేషనల్ హైవే నుంచి నేషనల్ హైవేకు కనెక్ట్ అయ్యేలా ఔటర్ రింగ్ రోడ్డు ఉండాలని చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి టెక్స్‌టైల్ పార్క్‌కు కనెక్టివిటీ ఉండేలా రోడ్డుమార్గం ఉండేలా చూడాలన్నారు. స్మార్ట్ సిటీ మిషన్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. డ్రింకింగ్ వాటర్ లైన్స్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. నాలాలు ఆక్రమణలకు గురవకుండా చర్యలు చేపట్టాలన్నారు. నగర అభివృద్ధికి సంబంధించి సహకారం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. వరంగల్‌లో డంపింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



# పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి

## -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** వనపర్తి జిల్లాలో వివిధ రంగాల్లో పెండింగ్లో ఉన్న ధరణి దరఖాస్తులను వారం గడువులోగా పరిష్కరించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం అంశంపై శనివారం సీసీఎల్ఏ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధరణి దరఖాస్తులను వేగంగా పరిష్కారం చేయాలని కలెక్టర్లకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ తాసిల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ప్రసంగిస్తూ జిల్లా వ్యాప్తంగా తాసిల్దార్. ఆర్ డి ఓ. అదనపు కలెక్టర్ రెవిన్యూ కలెక్టర్ వివిధ దశలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను వారం గడువులోగా పరిష్కరించాల అన్నరూ. దరఖాస్తులను అనవసర కారణాలతో రిజెక్ట్ చేయకుండా నాణ్యతగా పరిష్కరించాలని అన్నారు. రాబోయే వారం రోజులు అందరూ తహసిల్దార్లు రోజుకు 100 చొప్పున దరఖాస్తుల పరిష్కారం చేయాలని అన్నారు.

# రమేష్ రాథోడ్ మృతికి నామ నాగేశ్వరరావు సంతాపం




**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఆదిలాబాద్ మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ మృతి పట్ల ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం ఇక్కడ ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆయన అకాల మృతికి సంతాపం తెలిపి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తెలుగుదేశం, బీఆర్ఎస్ పార్టీల్లో ఉన్నప్పుడు ఆయనతో కలిసి పని చేసిన సందర్భాన్ని ఈ సందర్భంగా నామ గుర్తు చేసుకొని బాధ పడ్డారు. రమేష్ తెలంగాణా ఉద్యమంలో కూడా పని చేసిన సందర్భాన్ని మననం చేసుకున్నారు. ఆయన పవిత్రాత్మకు శాంతి కలగాలని దైవాన్ని ప్రార్ధించారు నామ నాగేశ్వరరావు.

# డిఎస్ మృతికి బిఆర్ఎస్ నేతల సంతాపం

## భౌతిక కాయం వద్ద మాజీమంత్రుల నివాళి

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు :** కాంగ్రెస్ సీనియర్ నేత డీ శ్రీనివాస్ మృతిపట్ల మాజీ మంత్రులు హరీశ్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, వేముల ప్రశాంత్ రెడ్డి సంతాపం వ్యక్తంచేశారు. మంత్రిగా, ఎంపీగా డీఎస్ సుదీర్ఘకాలం సేవలందించారని హరీశ్ రావు అన్నారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. డీఎస్ మరణం బాధాకరమని తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. కిందిస్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగి ఉన్నత స్థాయికి చేరుకున్నారని చెప్పారు. ఉమ్మడి రాష్ట్ర రాజకీయాల్లో కీలకపాత్ర పోషించారని వెల్లడించారు. బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో డీఎస్ పార్థివదేహానికి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. సామన్య కార్యకర్త నుంచి పీసీసీ అధ్యక్షుడి వరకు అంచెలంచెలుగా డీఎస్ ఎదిగారని మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఆయన మృతిపట్ల సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గతకొతకాలంగా

# ఆపరేషన్ ముస్కాన్ -10 నిర్వహణపై సమీక్ష







**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** బాలకార్మికులు లేకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై వుందని ఉమెన్ సేఫ్టీ వింగ్ ఎస్పీ వి.అశోక్ కుమార్ అన్నారు. జులై 1 నుండి 31 వరకు నిర్వహించనున్న ఆపరేషన్ ముస్కాన్ - 10 కార్యక్రమంలో భాగంగా అడిషనల్ డీజీపీ శ్రీమతి శిఖా గోయెల్ (ఉమెన్ సేఫ్టీ వింగ్) ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉమెన్ సేఫ్టీ వింగ్ ఎస్పీ అశోక్ కుమార్ జిల్లాల పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ ,తదితర అధికారులతో సమీక్ష సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాల వారిగా తప్పిపోయిన పిల్లలను గుర్తించి వారి తల్లితండ్రుల వద్దకు చేర్పించడం, అనాధలకు పునరావాసం కల్పించేందుకై ఆపరేషన్ ముస్కాన్ పేరుతో నిర్వహిస్తున్న కార్యక్రమంలో పోలీస్ శాఖతో పాటు మహిళా శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, విద్యా, వైద్య ఆరోగ్య శాఖ, రెవెన్యూ, స్వచ్ఛంద సంస్థలు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీల భాగస్వామ్యంతో సమన్వయంతో ముందుకు సాగుతుందన్నారు. తప్పిపోయిన చిన్నారుల కోసం అన్ని ప్రధాన రైల్వే స్టేషన్లు, బస్టాండ్ లను, జనసామర్థ్యం కలిగిన జంక్షన్లు, చౌరస్తాలు, నిర్మాణ స్థలాలు, హోటళ్లు, బ్రిడ్జిలు, ఫ్లైఓవర్లను తనిఖీ చేయాలని అన్నారు. ఇందుకుగాను ప్రతీ డివిజన్ లో ఒక ఎస్.ఐ, నలుగురు పోలీస్ కానిస్టేబుళ్లు కలిగిన ప్రత్యేక టీమ్‌లను జిల్లా అధికారులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతీ టీమ్‌లో ఒక మహిళా సిబ్బంది ఉండేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ లో గుర్తించి స్వాదీనం చేసుకున్న పిల్లలను ఆయా జిల్లాల్లోని చైల్డ్ వెల్ఫేర్ కమిటీలకు అప్పగిస్తారని అన్నారు. చైల్డ్ వెల్ఫర్ కమిటీల ద్వారా దొరికిన పిల్లలను వారి తల్లిదండ్రులకు అప్పగిస్తారని, సరైన చిరునామా దొరకని పిల్లలను షెల్టర్ హోంలలో ఉంచుతారని అన్నారు. ఈ ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం సందర్భంగా హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాలలో బాల కార్మికులు దొరికినట్లైతే ఆయా యజమానులపై బాలకార్మిక నిషేధ చట్టం, వెట్టిచాకిరి నిరోధక చట్టం తదితర చట్టాలను అనుసరించి కేసులు నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా గొర్రెలు, మేకల కాపరులుగా, కిరాణం షాప్‌లు, మెకానిక్ షాపులు, హోటళ్లలో పని చేస్తున్న వారిని, బిక్షాటన చేస్తున్న, ఇటుక బట్టీలు, పౌల్ట్రీఫామ్‌లలో పని చేసిన, ఇతర ఏ ప్రాంతాల్లోనైనా పని చేస్తున్న వారిని గుర్తించి వారి తల్లితండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించాలని, లేదా స్టేట్ హోమ్‌కు పంపించాలన్నారు. ఎవరైనా వీది బాలలను చూసినప్పుడు 1098 లేదా,112, 100, స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఖమ్మం నుండి వీడియో కాన్ఫరెన్స్ పాల్గొన్న అడిషన్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టనున్న అపరేషన్ ముస్కాన్ -10 అన్నారు. ఈ సమావేశంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధికారులు లింగయ్య, లక్ష్మయ్య, సిఐ అహ్తు, ఆరోగ్య శాఖ డాక్టర్ ప్రమీల, టి.విష్ణువందన (డి సి పి ఓ, డబ్ల్యూ సి డి మరియు ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి) కార్మిక శాఖ చెందిన అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు, వ్వెంగమాంబ, శాస్త్రి, యేసుపాదం,నాలుగు డివిజన్ల పోలీసు డివిజన్ ఎస్ఐలు, టీమ్ సభ్యులు, సిసిఆర్బి ఏఎస్ఐ జ్యోతి, షేర్ ఓపెన్ షెల్టర్ కోఆర్డినేటర్, ఏఐడి డిస్ట్ కోఆర్డినేటర్ డీసీపీయు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల ఐక్యత సంక్షేమమే ధ్యేయం

## - నగర ఆర్యవైశ్య సంఘ అధ్యక్షునిగా గెలిపించండి... సేవ చేసుకుంటా...

## - విలేకరుల సమావేశంలో మాజీ కౌన్సిలర్ పెనుగొండ ఉపేందర్ రావు





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** పేద, ధనిక తేడా లేకుండా ఖమ్మం నగరంలో ఆర్యవైశ్యుల ఐక్యత సంక్షేమవే ధ్యేయంగా పనిచేస్తానని, నేడు ఖమ్మం వాసవి గార్డెన్ లో జరిగే ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘ అధ్యక్ష ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ కౌన్సిలర్, మాజీ నగర అధ్యక్షులు పెనుగొండ ఉపేందర్ రావు నగర ఆర్యవైశ్యులకు విజ్ఞప్తి చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెనుగొండ ఉపేందర్ రావు మాట్లాడుతూ... ఖమ్మం నగరంలో ఎంతోమంది పేద, మధ్యతరగతి ఆర్యవైశ్యులు ఉన్నారని అనేక సమస్యలతో జీవనం కొనసాగిస్తున్న వారిని ఐక్యం చేసి వారి సంక్షేమాభివృద్ధే ధ్యేయంగా పాటుపడుతానని అన్నారు. 2015 నుండి 17 వరకు తాను ఆర్యవైశ్య సంఘం నగర అధ్యక్షునిగా పనిచేసిన సమయంలో అనేక సేవా కార్యక్రమాలు చేశానని గుర్తు చేశారు. అందులో 12 వేల మందికి 'కార్తీకమాస వన సమారాధన, 220 మందికి సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతము, గాంధీ జయంతికి అన్నదాన కార్యక్రమం, పేద ఆర్యవైశ్య పిల్లలకు స్కాలర్ షిప్ లు, బూట్లు, డ్రెస్సులు, టైలు, నోటు పుస్తకాలు, బ్యాడ్జీలు, ఫ్యాడ్ లు ఉచితంగా ఏర్పాటు చేశానని గుర్తు చేశారు. ఆదివారం జరిగే నగర ఆర్యవైశ్య సంఘ అధ్యక్ష ఎన్నికల్లో బ్యాలెట్ నెంబర్ 2 పై ఓటువేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆర్యవైశు ్యలను మరొక్కసారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేన్ మార్కెట్ కమిటీ సభ్యులు కందిబండ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.







# ధరణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## -సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** జిల్లాల్లో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జూన్ 15 నుంచి జూన్ 28 వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ఆర్ఐ పట్టా పాస్ పుస్తకం, కోర్టు కేసు, కోర్టు వివాదంలో ఉన్న పట్టా పాస్ పుస్తకం, డేటా కరెక్షన్, జిపిఏ, ప్రొహిబిటెడ్ ప్రాపర్టీ, నూతన పట్టా పాస్ పుస్తకాల జారీ/ నాలా, ఖాతా మెర్జింగ్, భూ సంబంధిత ఫిర్యాదులు, నాలా పిపిబి, పెండింగ్ మ్యూటేషన్, సక్సెషన్, అర్బన్ ల్యాండ్ మొదలగు అంశాలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ కమిషనర్ మాట్లాడుతూ, అందుబాటులో ఉన్న రికార్డులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తరువాత సంబంధిత ధరణి దరఖాస్తులను ఆన్లైన్లో అప్డేట్ చేసి డిస్పోజ్ చేయాలని అన్నారు. ఆధార్ బయోమెట్రిక్ వేలి ముద్ర స్వీకరణ సంబంధించి ఎల్ 0 పరికరాల వినియోగ గడువు ముగుస్తున్న నేపథ్యంలో జిల్లాలకు ఎల్ 1 బయోమెట్రిక్ పరికరాలు పంపడం జరిగిందని, వీటిని సరిగ్గా రీప్లేస్ చేయాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ విద్యార్థుల కోసం సమీకృత గురుకుల విద్యా సంస్థ ఏర్పాటుకు అనుకూలంగా 20 ఎకరాల స్థలాన్ని గుర్తించాలని ఆయన అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో ధరణి దరఖాస్తుల పరిష్కారం పూర్తి చేసి ఆన్లైన్ లో పెండింగ్ ధరణి దరఖాస్తులు డిస్పోజ్ చేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీవోలు జి. గణేష్, ఎల్. రాజేందర్, తహశీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు సేవలు అందించిన మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ మరణం తీరని లోటు

## -ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**వనపర్తి జిల్లా ప్రతిని తెలంగాణ ముచ్చట్లు:** కాంగ్రెస్ పార్టీకి అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడిగా, మంత్రిగా కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలందించిన ధర్మపురి శ్రీనివాస్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గారు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం ఆయన ఎనలేని సేవలు అందించారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలోను ఆయన తన ప్రత్యేకతను చాటుకున్నారాన్నరు. ఈ సందర్భంగా మృతుడు డి శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.





# ఉద్యోగం చేస్తున్న ప్రతి ఒక్కరూ పదవీ విరమణ తప్పదు

## -అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :ఉద్యోగం చేస్తున్న ప్రతి ఒక్కరూ పదవీ విరమణ తప్పదని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. కలెక్టరేట్ లో సూపరింటెండెంట్ లు చెన్నాప్రగడ సత్యనారాయణ, డి. తిరుమలాచారి, హౌజింగ్ ఏఇ జి. శోభన్ బాబు లు పదవీవిరమణ పొందుతున్న సందర్భంగా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శనివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ ముఖ్యఅతిథిగా విచ్చేసి పదవీ విరమణ పొందిన వారిని సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తమ ఉద్యోగంలో చాలా గుర్తింపు తెచ్చుకుని అంకితభావంతో పని చేశారని తెలిపారు. పదవీవిరమణ పొందుతున్న ప్రతి ఒక్కరూ పదవీవిరమణ తరువాత జీవితాన్ని ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి రాజేశ్వరి, కలెక్టరేట్ ఎ.ఓ. అరుణ, రెవిన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి, వెంకన్న అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో వరదనీటి ప్రమాదం

## అండర్ పాస్‌ల వద్ద మునిగి వృద్ధుడు, ఇద్దరు బాలల మృతి

న్యూఢిల్లీ,జూన్29తెలంగాణ ముచ్చట్లు : దేశ రాజధాని ఢిల్లీలో శుక్రవారం కురిసిన భారీ వర్షాలకు పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు కూడళ్లలో ఉన్న అండర్‌పాస్‌లు నీటితో నిండాయి. దీంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఓఖ్లాలోని అండర్‌పాస్‌లో నిలిచిన నీటిలో మునిగి వృద్ధుడు మరణించాడు. మృతుడ్ని 60 ఏళ్ల దిగ్విజయ్ కుమార్ చౌదరిగా గుర్తించారు. స్కూటీ నడిపిన ఆయన అక్కడి నీటిలో పడి చనిపోయినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అలాగే ఔటర్ నార్త్ ఢిల్లీలోని సమయ్‌పూర్ బద్లీ ప్రాంతంలో శనివారం మధ్యాహ్నం అండర్‌పాస్‌లో నీటిలో మునిగి ఇద్దరు బాలురు, మరోచోట ఇద్దరు పిల్లలు చనిపోయారు. కాగా, ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) బేస్‌మెంట్ ప్రాంతం శనివారం కూడా వరద నీటితో నిండింది. ఆపరేషన్ థియేటర్, ట్రామా సెంటర్ కూడా నీట మునిగాయి. ఈ నేపథ్యంలో ఇక్కడ వైద్య సేవలు నిలిపివేసినట్లు ఎయిమ్స్ అధికారి తెలిపారు. అయితే విద్యుత్ పునరుద్ధరణ తర్వాత పరిస్థితి సీరియస్‌గా ఉన్న నలుగురికి శస్త్రచికిత్సలు జరిగాయని చెప్పారు. నిలిచి ఉన్న నీటిని మోటార్ పంపుల ద్వారా తోడినట్లు వెల్లడించారు.

# నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సి. నాగరాణిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ అజిత

భీమవర, తెలంగాణ ముచ్చట్లు : సాదారణ ఐఏఎస్ ల బదిలీలలో బాగంగా రాష్ట్ర ప్రభుత్వం పలువురు ఐఏఎస్ లను బదిలీ చేయగా పశ్చిమగోదావరి జిల్లా కు సి. నాగరాణి ని నియమిస్తూ ఉత్తర్వులు జారి చేసింది. పశ్చిమగోదావరి జిల్లాకు వచ్చినటువంటి కలెక్టర్ ని శనివారం జిల్లా ఎస్పీ కలెక్టర్ కార్యాలయం నందు మర్యాదపుర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సంధర్భంగా జిల్లాలో శాంతి భద్రతలకు సంబంధించిన పలు అంశాలపై ఇరువురూ చర్చించడం జరిగింది.

# తెలంగాణ సమస్యలపై గళం విప్పుతా

## పెద్దపల్లికి ఎంపి గడ్డం వంశీకృష్ణ

పెద్దపల్లి,జూన్29తెలంగాణ ముచ్చట్లు : దేశవ్యాప్తంగా నియంతృత్వ పాలనకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. గత పది ఏళ్లలో ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ గొంతు విప్పి మాట్లాడే పరిస్థితి లేదన్నారు. తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్క సమస్యను పార్లమెంట్లో గట్టిగా వినిపిస్తామని చెప్పుకొచ్చారు.

పెద్దపల్లి పార్లమెంట్ సభ్యునిగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత మొదటిసారిగా జిల్లాకు వచ్చిన గడ్డం వంశీకృష్ణకు ఘనస్వాగతం పలికారు పార్టీ నాయకులు, కార్యకర్తలు.కాక అభిమానులు. ఈ సందర్భంంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ.. నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ పై కేంద్ర ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. అందరం కలిసి స్పీకర్ ను ప్రశ్నించామని దీనిపై చర్చ జరపాలని కోరామన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని వెల్లడించారు. ఢిల్లీ,అయోధ్యలో బీజేపీ ప్రభుత్వం నిర్మించిన టెర్మినల్స్,అండర్ పాస్ లు రోడ్లు పలు అభివృద్ధి పనులు ఎన్నికల కంటే ముందే తాము అభివృద్ధి చేశామని గొప్పగా చెప్పుకున్నారన్నారు. ఇలాంటి జిమ్మిక్కులు వాడుకొని బీజేపీ మెజారిటీ సీట్లు సాధించిందని విమర్శించారు. కాక ఆశీర్వాదంతో పెద్దపల్లి ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని చెప్పిన వంశీకృష్ణ.. తన గెలుపుకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

# ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం

## తెలంగాణకు భారీ వర్ష సూచన

హైదరాబాద్,జూన్29తెలంగాణ ముచ్చట్లు : ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతుంది. అల్పపీడనం కారణంగా రాష్ట్రంలో వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణశాఖ వెల్లడించింది. రెండ్రోజుల పాటు తెలంగాణలో మోస్తరు వర్షాలకు అవకాశం ఉందని వెల్లడించింది. పలు జిల్లాలకు వర్షాల నేపథ్యంలో ఎల్లో అలర్ట్ జారీ చేసింది. నేడు, రేపు హైదరాబాద్‌లో తేలికపాటి వర్షాలకు ఛాన్స్ ఉందని తెలిపింది. కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, ఖమ్మం,కొత్తగూడెం, వికారాబాద్ సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి..ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఈదురుగాలూలతో కూడిన మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని తెలిపింది. బలమైన/ స్థిరమైన ఉపరితల గాలులు రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలలో వీచే అవకాశం ఉంది.అల్పపీడనం, రుతుపవనాలు చురుగ్గా మారడంతో ఉత్తర కోస్తాకు భారీ వర్ష సూచన చేసింది వాతావరణశాఖ.. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. గంటకు 55 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది? మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికారుల సూచనలు చేశారు. రానున్న రెండు రోజులు ఏపీలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ చెబుతుంది.

# తెలంగాణ అవసరాల మేరకే విద్యుత్ ఒప్పందాలు

## - నిబంధనలకు లోబడే అవగాహన

## - జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌కు జగదీశ్‌రెడ్డి లేఖ

హైదరాబాద్,జూన్29తెలంగాణ ముచ్చట్లు : భారాస హయాంలో నిర్మించిన విద్యుత్ ప్లాంట్లు, విద్యుత్ కొనుగోళ్ల విషయంపై విచారణ జరుపుతోన్న జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌కు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి లేఖ రాశారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో ఉన్న విద్యుత్ అవసరాలు, దక్షిణాది రాష్ట్రాల మధ్య నెలకొన్న పోటీ వాతావరణం దృష్టిలో పెట్టుకొని ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంతో నాటి రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం చేసుకుందని పేర్కొన్నారు. 2003 కేంద్ర ప్రభుత్వ విద్యుత్ చట్టం ప్రకారం పీజీసీఐఎల్ నిబంధనలకు లోబడే ఒప్పందాలు జరిగాయన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఇది దోహదపడిందేగానీ, ఎలాంటి నష్టం జరగలేదని తెలిపారు. భద్రాద్రి విద్యుత్ కేంద్రం సబ్ క్రిటికల్ టెక్నాలజీతో నిర్మాణం విషయంలో అప్పుడు ఉన్న చట్టాలకు, నిబంధనలకు లోబడే నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అతి తక్కువ కాలంలో నిర్మాణం పూర్తి చేస్తామని బీహెచ్‌ఈఎల్ ముందుకురావడంతో కొత్తగూడెంలో 800 మెగావాట్ల ప్రాజెక్టు, మణుగూరులో నాలుగు 270 మెగావాట్ల ప్రాజెక్టుల నిర్మాణం ఆ సంస్థకు అప్పగించినట్లు చెప్పారు. రైతులకు 24 గంటల విద్యుత్, పెరుగుతోన్న విద్యుత్ డిమాండ్లను దృష్టిలో పెట్టుకొనే నల్గొండ జిల్లా దామరచర్లలో 4వేల మెగావాట్ల అల్ట్రా మెగా పవర్‌ఎ÷-లాంట్ నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఒక విషయంలో విచారణ జరుపుతున్నప్పుడు ఒప్పందాల్లో భాగస్వాములైన అందరినీ విచారించాలి గానీ, కొంతమంది వద్దే సమాచారం తీసుకొని మీడియా సమావేశంలో మాట్లాడటం బాధకరమన్నారు. ఇది తమ రాజకీయ ప్రత్యర్థులు కక్షపూరితంగా చేసిన నిరాధార, అర్థరహిత ఆరోపణలకు ఊతమిచ్చినట్లు ఉందనిపేర్కొన్నారు.ఈమేరకుసుదీర్ఘలేఖను జగదీశ్ రెడ్డి జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌కు పంపించారు.

# జూలై 1నుంచి కాకినాడలో జనసేనాని పర్యటన

## గొల్లప్రోలులో పెన్షన్లు పంపిణీ చేయనున్న డిప్యూటి సిఎం

కాకినాడ,జూన్29తెలంగాణ ముచ్చట్లు : కాకినాడ జిల్లాలో పర్యటించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ షెడ్యూల్ సిద్ధం అయ్యింది. అందుకు సంబంధించిన షెడ్యూల్ విడుదల అయింది. జులై 1వ తేదీ నుంచి 3 రోజుల పాటు పవన్ కళ్యాణ్ పర్యటన ఉండబోతుందని ప్రకటించారు. తొలి రోజు గొల్లప్రోలులో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత పిఠాపురం జనసేన నేతలతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. అలాగే, జూలై 2వ తేదీన కాకినాడ కలెక్టరేట్ లో పంచాయతీరాజ్, ఇరిగేషన్, అటవీ శాఖ అధికారులతో సమీక్ష డీప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అలాగే, జులై 2వ తేదీన సాయంత్రం జనసేన పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమావేశం కానున్నారు. ఇక, జులై 3న ఉదయం ఉప్పాడ కొత్తపల్లి సముద్ర ప్రాంతాన్ని పరిశీలించనున్నారు. ఆ తర్వాత సాయంత్రం పిఠాపురంలో వారాహి కృతజ్ఞతా సభలో ఆయన ప్రసంగించనున్నారు. అయితే, ఇవాళ ( శనివారం ) పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎంగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత తెలంగాణలోని కొండగట్టు అంజన్నను దర్శించుకుని ప్రత్యేకంగా పూజలు నిర్వహించి.. మొక్కులను చెల్లించుకున్నారు. కాగా, కొండగట్టుకు వెళ్తుండగా తెలంగాణలోని బీజేపీ-జనసేన పార్టీలకు చెందిన కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఆయనకు ఘన స్వాగతం పలికారు.



# ధర్మపురి శ్రీనివాస్ మృతికి నామ నాగేశ్వరరావు సంతాపం

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : మాజీ మంత్రి,మాజీ ఎంపీ ధర్మపురి శ్రీనివాస్ మృతికి మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. మంత్రిగా, ఎంపీగా ఉమ్మడి రాష్ట్రానికి, తెలంగాణకు ఆయన విశేష సేవలందిం చారని తన సంతాప సందేశంలో నామ పేర్కొన్నారు. శ్రీనివాస్ మృతి వార్త తెలిసిన వెంటనే ఆయన కుమారుడు, లోక్ సభ సభ్యులు అరవింద్ కు ఎంపీ నామ నాగేశ్వరరావు ఫోన్ చేసి పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపి, మనోధైర్యం కల్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.ఆయనతో ఉన్న పరిచయాలు, గత స్మృతులను ఈ సందర్భంగా గుర్తు చేసుకొని బాధ పడ్డారు. సామాన్య కార్యకర్త నుంచి ఉన్నత స్థాయి వరకు అంచలంచెలుగా రాజకీయంగా ఎదిగి, ఎన్నో ఉన్నత పదవులను నిర్వహించారని నామ అన్నారు.

# శ్రీ చైతన్య హాస్టల్లో కాలం చెల్లిన ఆహార పదార్థాలు

## తనిఖీల్లో ఆశ్చర్య పోయిన అధికారులు

జగిత్యాల,జూన్29తెలంగాణ ముచ్చట్లు : శ్రీ చైతన్య స్కూల్ హాస్టల్ లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు చేపట్టారు. తనిఖీలు చేసిన అధికారులు ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు. హాస్టల్ లో పిల్లలకు వడ్డించే వస్తువులు కాలం చెల్లినవిగా గుర్తించారు. పాల ప్యాకెట్ నుండి నిల్వ ఉంచే పదార్థాలన్ని కుళ్లినవిగా నిర్ధారించారు. జగిత్యాల జిల్లా జాబితాపూర్ లోని శ్రీ చైతన్య స్కూల్ హాస్టల్ లో ఫుడ్ సేఫ్టీ అధికారులు రైడ్ చేశారు. ఆహార పదార్థాల్లో పురుగులు,నాసిరకంగా ఉన్న పదార్థాలు వినియోగిస్తున్నారని గుర్తించారు. కాలం చెలిన వస్తువులను చెత్తలో అధికారులు పడేశారు. 3వ తరగతి నుండి 10 వ తరగతి వరకు హాస్టల్ లో వందలాది మంది విద్యార్థులు హాస్టల్లో ఉంటున్నట్టు గుర్తించారు. ఇలాంటి వస్తువులు తినడం వలన విద్యార్థులు అనారోగ్యలకు గురవుతారని అన్న ఫుడ్ సేఫ్టీ అధికారులు తెలిపారు. యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ అధికారి అనూష తెలిపారు.

# కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ గడువు పొడిగింపు

## మరో రెండు నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

హైదరాబాద్,జూన్29తెలంగాణ ముచ్చట్లు : కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ గడువును మరో రెండు నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల, బ్యారేజీలపై విచారణకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ నెలతో పీసీ ఘోష్ కమిషన్ గడువు పూర్తికానుంది. విచారణ కొనసాగుతోన్న నేపథ్యంలో గడువును ఆగస్టు 31 వరకు పొడిగించింది. కమిషన్ ముందు విచారణకు హాజరైన ప్రాజెక్టుకు సంబంధించిన మాజీ ఈఎన్సీలు, ప్రస్తుత ఈఎన్సీలు, సీఈలు, ఇతర ఇంజినీర్లు, నిర్మాణ సంస్థల ప్రతినిధులను పూర్తి వివరాలతో అఫిడవిట్లు దాఖలు చేయాలని ఈ నెల మొదటి వారంలో నిర్వహించిన విచారణ సందర్భంగా జస్టిస్ పీసీ ఘోష్ ఆదేశించారు. దీంతో గురువారం వరకు 60 మంది సీల్డ్ కవర్లలో అఫిడవిట్లు దాఖలు చేసినట్లు తెలిసింది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273

# రూ.655 కోట్ల తో 6 రోడ్లు మంజూరు చేయడం జరిగింది

## -రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు







**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** గతంలో ఉన్న జాతీయ రహదారులకు ఇపుడు ఉన్న జాతీయ రహదారులకు సాక్షాత్తు ముఖ్యమంత్రి డిల్లీ వెళ్లినప్పుడల్లా కేంద్ర మంత్రులతో దగ్గర లిస్ట్ పెట్టి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుమారు రూ.655 కోట్ల తో ఈ సంవత్సరం 6 రోడ్లు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. ఆయా వివరాలను శనివారం తన క్యాంపు కార్యాలయంలో మంత్రి తుమ్మల మీడియా సమావేశంలో వివరించారు. గతంలో తాను ఆర్ అండ్ బి మంత్రిగా ఉన్నప్పుడు ఈ రహదారుల గురించి ప్రతిపాదన చేసినట్లు గుర్తు చేశారు. కొత్తగూడెం పాల్వంచకు బైపాస్ రోడ్డు 25 కిలోమీటర్ల మేర రూ.450 కోట్లు, ఎన్ హెచ్ 365ఏ ఎన్ హెచ్ 163జి మిస్సింగ్ లింక్ కలపడానికి 6 కిలోమీటర్ల మేర రూ.125 కోట్లు, భద్రాచలం పట్టణంలో ఎన్హెచ్30 అభివృద్ధి కోసం 7 కిలోమీటర్ల మేర రూ.50 కోట్లు కొత్తగూడెం కలెక్టరేట్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి రూ.2.64 కోట్లు కిన్నెరసాని పాత బ్రిడ్జి పక్కన కొత్త బ్రిడ్జి కోసం రూ.20.22 కోట్లు కోదాడ జంక్షన్ నుంచి వరంగల్ క్రాస్ రోడ్డు 7 కోట్లు మొత్తంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని జాతీయ రహదారుల అభివృద్ధి కోసం 654.86 కోట్ల రూపాయల పనుల కోసం ఆమోద ముద్ర పడిందన్నారు. రానున్న మూడు నెలల్లో డిపిఆర్ తయారుచేసి పనులు ప్రారంభించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు. ముఖ్యంగా ఆ రోజుల్లో విజయవాడ- జగదల్పూర్ జాతీయ రహదారి మంజూరు చేసినప్పుడు రుద్రపూర్ నుంచి పాల్వంచ ఊరు బయటికి తీసుకువెళ్లాలని ఆలోచనతో ఉన్నప్పుడు కొత్తగూడెం ప్రజల కోరిక మేరకు ఊర్లో నుంచి తీసుకెళ్లాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. నేడు ట్రాఫిక్ పెరగటంతో బైపాస్ రోడ్డు అడిగామన్నారు.అను శెట్టిపల్లి నుంచి కొత్తగూడెం నుంచి తిరిగేసుకుని పాల్వంచ రోడ్డు కలుస్తుందన్నారు . అది మొత్తం 25 కిలోమీటర్లు. కొత్తగూడెం అనుసందంగా ఉన్న జాతీయ రహదారికి అన్ని రోడ్లు కలిసే విధంగా నిర్ణయించడం జరిగిందన్నారు . ఈ రోడ్డు రూ. 450 కోట్లతో ప్రతిపాదన పెట్టడం జరిగింది. రెండోది జాతీయ రహదారికి శాంక్షన్ వచ్చింది కాబట్టి రూ. 125 కోట్ల తో 7 కిలోమీటర్ల తో ఖమ్మం చూట్టూ రింగ్ రోడ్డు మాదిరిగా ఏర్పడుతుందన్నారు.ఖమ్మం చూట్టూ వచ్చే రింగ్ రోడ్డు నేషనల్ హైవే అథారిటీ కాబట్టి ఎక్కడ బడితే అక్కడ రోడ్లు ఎక్కడానికి ఉండదు. నేషనల్ హైవే ఎగ్జిట్ ఇచ్చిన వాటి నుంచి రోడ్ ఎక్కాలి. ఖమ్మం నగరం చుట్టూ ఉన్న రహదారికి సర్వీస్ రోడ్ కావాలని కేంద్రానికి కోరడం జరిగిందని మంత్రి తుమ్మల వివరించారు. మూడో ది భద్రాచలం టౌన్ లో ఉన్న కొత్త బ్రిడ్జి నుంచి ఊరు చివరి వరకు 7 కిలోమీటర్ల వరకు 6 లైన్ రహదారి విస్తరణ కోసం రూ. 50 కోట్ల తో మంజూరు చేశారు. జాతీయ రహదారిలో ఉన్న నూతన కలెక్టరేట్ వద్ద ఫుట్ పాత్ బ్రిడ్జి రూ.2.46 కోట్ల తో, పాల్వంచ దగ్గర బ్రిడ్జి రెండో బ్రిడ్జి నిర్మాణం కోసం 20.22 కోట్ల తో అదేవిధంగా కోదాడ జంక్షన్ నుంచి వరంగల్ క్రాస్ రోడ్డు వరకు రూ. 7 కోట్ల కు ప్రతిపాదన తయారు చేయడం జరిగింది. అది కూడా శాంక్షన్ ఇవ్వడం జరిగింది. భద్రాచలం నుంచి ఏటూరు నాగారం గతంలో శాంక్షన్ ఇచ్చారు కానీ నెంబర్ ఇవ్వలేదు. గొదావరి వెంట బొగ్గు గనుల ఉన్నాయి కాబట్టి నేషనల్ హైవే అడిగాం. అది 93 కోట్ల. జగ్గయ్యపేట, తల్లాడ వైరా, కొత్తగూడెం రోడ్డు వస్తే నాలుగు లైన్లో రోడ్డు విస్తరణ పెండింగ్ లో ఉంది. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అది కూడా కేంద్రానికి నివేదిక ఇవ్వడం జరిగింది. భద్రాచలం టు రాజమండ్రి జాతీయ రహదారి గతంలో ఇవ్వడం జరిగింది పోలవరం ముంపు ప్రాంతం కావడంతో అది పెండింగ్లో పెట్టారు దానిని దమ్మపేట నుంచి అశ్వరావుపేట కి ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. కొత్త గా ఖమ్మం నగరం సమీపంలోని నాయుడుపేట నుంచి రాపర్తి నగర్ వరకు రెండు బ్రిడ్జిలు అడుగుతున్నాము. శ్రీ శ్రీ విగ్రహం దగ్గర ఒక ఫ్లై ఓవర్ బ్రిడ్జి, ఎన్టీఆర్ సర్కిల్ దగ్గర ఒక బ్రిడ్జి నిర్మాణం జరిగితే సిగ్నల్ ఫ్రీ ఉంటుంది కాబట్టి ఎవరికి ఇబ్బందులు ఉండదు. దీనికి రూ 80 కోట్లతో ప్రతిపాదనలు తయారుచేయడం జరిగిందన్నారు.కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నిరజా, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మి నారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పి. దుర్గాప్రసాద్, నేషనల్ హై వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వనం వీడి జనావాసాల్లోకి కోతులు..







### -స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులపై వానర సైన్యం దాడి..
### -విద్యార్థులు తల్లిదండ్రులకు గాయాలు
### - మంత్రి ఆదేశాలు బేఖతర్

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఓవైపు రోజు రోజుకీ కుక్కలు స్వైరవిహారం చేస్తుంటే.. మరోవైపు మేమున్నామంటూ కోతులు హడలెత్తిస్తున్నాయి. వానరాలు వనం వీడి జనంలోకి వచ్చి.. ఆహారం కోసం జనావాసాలపై దాడి చేస్తూ బెంబేలెత్తిస్తున్నాయి. చిన్నారులను వణికిస్తున్నాయి.. మనుషులపై దాడులు చేస్తున్నాయి. రోడ్డుపై వెళ్లే పిల్లలను కూడా హడలెత్తిస్తున్నాయి. నిన్నటివరకూ హైదరాబాద్ సహా పలు ప్రాంతాల్లో కుక్కల బెడదతో హడలెత్తిపోయారు ప్రజలు. ఇప్పటికీ పలు ప్రాంతాల్లో వీధికుక్కలు గుంపులుగా తిరుగుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. తాజాగా హైదర్ సాయి పేట లో కోతులు స్వైరవిహారం చేస్తూ.. పాఠశాల పిల్లలను హడలెత్తిస్తున్నాయి.హైదర్ సాయి పేట పాఠశాల ఆవరణంలో పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేయడంతో చెట్లు అధిక సంఖ్యలో ఉండటం వల్ల . చిన్న పిల్లలు కనిపిస్తే చాలు ఏకంగా అటాక్ చేస్తున్నాయి హైదర్ సాయి పేట పాఠశాల స్కూల్కు వెళ్తున్న విద్యార్థులపై కోతులు దాడి చేశాయి. అందరూ ఉండగానే పాఠశాలకు వచ్చిన పిల్లలపై దాడికి దిగి న వానరం. హైదర్ సాయి పేట ప్రాథమికోన్నత పాఠశాలలో రోజు రోజుకీ కోతుల బెడద పెరిగి పోతోంది. దీంతో జనం బెంబేలెత్తిపోతున్నారు.. కోతుల బెడద తట్టుకోలేక విద్యార్థులు పాఠశాలకు వెళ్లకపోవడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు తీసుకు వస్తున్న తీసుకు వస్తున్న సందర్భంలో విద్యార్థుల తల్లిదండ్రులను కోతులు ఒక్కసారిగా చుట్టు ముట్టాయి. కోతుల దాడిలో పిల్లల తల్లిదండ్రులకు గాయాలయ్యాయి. కాలుకి గాయం కావడంతో చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. కోతులతో ఉన్న ముప్పు గురించి గతంలో మండల పర్యటనలో భాగంగా హైదర్ సాయిపేట గ్రామానికి వచ్చిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కి విద్యార్థుల తల్లిదండ్రులు వినతి పత్రాన్ని అందజేయగా పల్లె ప్రకృతి వనం ఇక్కడ నుండి వేరే చోటికి మార్పిస్తామని హామీ ఇచ్చారు అయినా సరే మంత్రి మాటలు లెక్కచేయని పంచాయతీ సిబ్బంది పాఠశాలకు వెళ్లే పిల్లల తల్లిదండ్రులపై దాడి చేయడంతో అనారోగ్యానికి కారణం అవుతున్నారు.ఇప్పటికైనా స్పందించి పాఠశాల ఆవరణ నుంచి వేరే పరిసర ప్రాంతాలకు మార్చవలసిందిగా పిల్లల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు ప్రభుత్వానికి వేడుకుంటున్నారు.

# సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం వ్యయం పెంపు

### - నిబంధనలకు విరుద్దంగా అనుమతులపై సీఎం ఆగ్రహం
### - మౌఖిక ఆదేశాలతో ఎలా పెంచుతారని రేవంత్ ప్రశ్న
### - గడువులోగా నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశం

**వరంగల్,జూన్29తెలంగాణ ముచ్చట్లు :** వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం విషయంలో ఇష్టారీతిన అంచనా వ్యయం పెంచడంపై అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా రూ.1100 కోట్లున్న అంచనా వ్యయాన్ని రూ.1726 కోట్లకు ఎలా పెంచారని సీఎం ప్రశ్నించారు. కేవలం మౌఖిక ఆదేశాలతో రూ.626 కోట్ల వ్యయం ఎలా పెంచుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అంచనా వ్యయం పెంచడమేంటన్ని ÷రైయ్యారు. నిర్మాణ వ్యయంపై పూర్తిస్థాయి ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని సీఎం ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా యుద్ధప్రాతిపదికన హాస్పిటల్ నిర్మాణం పూర్తి చేయాల్సిందేనని నిర్మాణ సంస్థకు తేల్చి చెప్పారు. హైదరాబాద్తో పాటు సమానంగా వరంగల్ను అభివృద్ధి చేయాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి. హెరిటేజ్ సిటీగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వరంగల్ పర్యటనలో భాగంగా హనుమకొండ కలెక్టరేట్లో ప్రజాప్రతినిధులు, అధికారులతో సీఎం సమిక్ష నిర్వహించారు. ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి భూసేకరణ పూర్తి చేయాలని అధికారులకు సీఎం సూచించారు. ఆస్పత్రి విసయంలో మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా అంచనా వ్యయం పెంచడమేంటని ఆయన మండిపడ్డారు. నిర్మాణ వ్యయంపై పూర్తిస్థాయి ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా యుద్ధప్రాతిపదికన హాస్పిటల్ నిర్మాణం పూర్తి చేయాల్సిందేనని నిర్మాణ సంస్థకు సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు.అయితే.. ఇదిలా ఉంటే.. వరంగల్ సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. హైదరాబాద్ తో సమానంగా వరంగల్ ను అభివృద్ధి చేయాలన్న సీఎం.. హెరిటేజ్ సిటీగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి భూసేకరణ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. భూసేకరణకు అవసరమయ్యే నిధులకు సంబంధించి పూర్తి వివరాలు అందించాలని ఆదేశించారు. నేషనల్ హైవే నుంచి నేషనల్ హైవేకు కనెక్ట్ అయ్యేలా ఔటర్ రింగ్ రోడ్డు ఉండాలని, ఔటర్ రింగ్ రోడ్డు నుంచి టెక్స్టైల్ పార్కుకు కనెక్టివిటీ ఉండేలా రోడ్డుమార్గం ఉండేలా చూడాలన్నారు. స్మార్ట్ సిటీ మిషన్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టంను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, డ్రింకింగ్ వాటర్ లైన్స్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. నాలాలు ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు చేపట్టాలని, వరంగల్ నగర అభివృద్ధిపై ఇకనుంచి ప్రతీ 20రోజులకోసారి ఇంచార్జ్ మంత్రి సమీక్ష నిర్వహించాలని, నగర అభివృద్ధికి సంబంధించి సహకారం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ తెలిపారు. వరంగల్ లో డంపింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టాలని, ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు సీఎం రేవంత్ రెడ్డి.

# విమానాశ్రయ ఘటనపై రాజకీయ విమర్శలు

### మండిపడ్డ కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**న్యూఢిల్లీ,తెలంగాణ ముచ్చట్లు :** భారీ వర్షాల కారణంగా ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం కూలిన ఘటనపై ప్రతిపక్షాలు అనవసర ఆరోపణలు చేస్తున్నాయని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు విమర్శించారు. ఈ ఘటనతో రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. వనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'విమానాశ్రయ టెర్మినల్ కూలిన ఘటనపై ప్రతిపక్షాలు రాజకీయాలు చేస్తున్నాయి. ఇది నాకు ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. వారు అసత్యాలు ప్రచారం ప్రచారం చేస్తున్నారు. కూలిన భవనం 15 ఏళ్ల క్రితం అంటే 2009లో ప్రారంభించారు. ప్రధాని మోదీ ప్రారంభించిన టెర్మినల్ వేరు. ఇలాంటి ఫేక్ న్యూస్లు ప్రచారం చేయడం సరికాదు' అని రామ్మోహన్ పేర్కొన్నారు. పైకప్పు కూలిన ఘటనపై తాను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నానని ఎక్స్లో వెల్లడించారు. టెర్మినల్ వన్ వద్ద ఉన్న ప్రయాణీకులందరికీ సహాయం వెంటనే అందించాలని అధికారులను ఆదేశించినట్టు చెప్పారు. ఘటనలో ఒకరు చనిపోగా.. మృతుడి కుటుంబానికి రూ.20 లక్షల ఆర్థికసాయం అందజేస్తామని ప్రకటించారు. విమానాశ్రయ టర్మినల్ కూలిన ఘటనపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మాట్లాడుతూ.. 'గత పదేళ్లలో మోదీ పాలనలో దేశంలో జరిగిన నాసిరకం పనులకు తాజాగా జరిగిన ఘటనలు నిదర్శనం. అయోధ్యలో నీటి లీకేజ్, విమానాశ్రయం కూలిపోవడం తదితర సమస్యలన్నీ నాసిరకం పనుల వల్లే జరిగాయి. 2023 -24లలో డబుల్ ఇంజిన్ సర్కార్ నిర్మించిన 13 కొత్త వంతెనలు కూలిపోయాయి.







# మొక్కులను చెల్లించుకున్న ఎం ఎల్ ఏ కావ్య కృష్ణారెడ్డి

కావలి, **తెలంగాణ ముచ్చట్లు :** ఎమ్మెల్యేగా దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి (కావ్య క్రిష్ణారెడ్డి) అత్యధిక మెజారిటీతో గెలిచి కావలి చరిత్రను తిరగరాసిన సందర్భంగా షిరిడీ లోని ఆ సాయి నాదుడిని నాసిక్ లోని త్రయంబేకేశ్వరుడిని శనివారం దర్శించుకొని మొక్కులను తీర్చుకున్నారు. కావలి నియోజకవర్గంలోని ప్రజలందరికీ సాయి నాధుని త్రయంబేకేశ్వరుని ఆశీస్సులు ఉండాలని, కావలి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడవాలని కోరుకున్నారు.

# ఉపాధి పనులను చేపట్టాలి

## ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు, **తెలంగాణ ముచ్చట్లు :**ఈ సంవత్సరంలో చేపట్టి బోయే ప్రతిపాదనలను మండలాల వారీగా ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు వివరించారు. స్థానిక సి ఎల్ అర్ సి కార్యాలయంలో డ్వామా అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బందితో సమీక్ష సమావేశం శనివారం జరిగింది. వివిధ శాఖల సమీక్షలో భాగంగా డ్వామాకార్యాలయానికి వెళ్లిన ఆయనకు అధికారు లు స్వాగతం పలికారు. శాలువాతో సత్కరించారు.ప్రధానంగా ఉ పాధిహామీ పథకానికి సంబంధించి గతంలో చేసిన పనులు, పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాదిలో చేపట్టబోయే ప్రతిపాదనలను మండలాల వారీగా అధికారులు ఆయనకు వివరించారు. రైతులకు ఉపయోగపడేలా వ్యవసాయ అనుబంధ పనులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన ఇన్చార్జి ఎపిడి మృదుల కు సూచించారు.గత ప్రభుత్వంలో జలకళ ద్వారా, నియోజకవర్గం మొత్తంమీద 430 బోర్లు వేయగా కేవలం ఐదింటికి మాత్రమే మోటార్లు బిగించినట్లు అధికారులు తెలిపారు. విద్యుత్ లైన్లు లేకపోవడం, కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడం వంటి కారణాలవల్ల మోటార్లు బిగించడంలో జాప్యం జరిగిందని ఆయనకు వివరించారు. నూతన ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న తర్వాత మిగతావాటి గురించి ఆలోచిద్దామని తెలిపారు. ఉద్యానపంటల ఎంపిక, మొక్కల పంపిణీ, ప్రభుత్వ రాయితీలు తదితరుల అంశాల గురించి సమీక్ష చేశారు. ఈ సమావేశంలోడ్వామా ఇన్చార్జి ఏపిడి మృదుల, ఆయా మండలాల ఏపీఓ లు ఎల్ వి సుజాత, వెంకటేశ్వర్లు, ఈసీలు, బీఎఫ్టీలు, సి ఓ లు,టిఏలు, ఇంజనీరింగ్ సిబ్బంది హాజరయ్యారు.

# కాకర్లమూడి లో విద్యార్థులకు స్కూల్ కిట్లు పంపిణీ చేసిన కాగిత కృష్ణ ప్రసాద్

పెడన,**తెలంగాణ ముచ్చట్లు :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం వారు సరఫరా చేసే స్టూడెంట్ కిట్లు పంపిణీ కార్యక్రమాన్ని పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కాకర్లమూడి గ్రామంలోనీ ప్రాథమికోన్నత పాఠశాల నందు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కావున విద్యార్థులు అందరు చక్కగా చదువుకుని విద్యావంతులు కావాలన్నారు. మండల విద్యాశాఖ అధికారి 1 దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ చదువుకోవడం వలన క్రమశిక్షణ అలవడుతుందన్నారు.

# అక్కినేని నాగేశ్వర రావు కళాశాలలో జాతీయ గణాంక దినోత్సవం వేడుకలు





గుడివాడ, **తెలంగాణ ముచ్చట్లు :** స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో 29వ తేది జాతీయ గణాంక వేడుకలను పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ మాట్లాడుతూ డేటా ఆధారిత నిర్ణయం తీసుకోవడం అనేది విద్య ప్రక్రియ మెరుగుదల దిశగా నిర్ణయాలకు మార్గనిర్దేశం చేసేందుకు మరియు విశ్లేసించుటకు ఉపయోగపడుతుందని తెలియజేసారు. తదనంతరం కళాశాల గణాంక అధ్యాపకురాలు పి. శ్రీదేవి కళాశాలలో గణాంక శాస్త్రం యొక్క గోప్పధనాన్ని గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమములో కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె. ప్రసాద్, కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె.ఎస్.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శివనాద్, చీఫ్ లైబ్రేరియన్ బి.ఎస్.ఎస్. పద్మజ, మరియు అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ జూలై 1న పెన్షను దారులకు ఇళ్ళ వద్దే పంపిణీ



మచిలీపట్నం, **తెలంగాణ ముచ్చట్లు :** జిల్లాలో జూలై 1న సామాజిక పింఛన్లు పింఛనుదారుల ఇళ్ళవద్దే పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ శనివారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఆయా జిల్లాల్లో పింఛన్ల పంపిణీ ఏర్పాట్లు సమీక్షించారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని జిల్లాలో పెన్షన్ల పంపిణీ వివరాలు సిఎస్‌కి వివరించారు ఎన్టీఆర్ భరోసా పథకం క్రింద కృష్ణాజిల్లాలో 2,42,321 మంది లబ్ధిదారులకు సామాజిక పింఛన్లు పంపిణీ చేయుటకు ఏర్పాట్లు చేసినట్లు, పింఛన్ పంపిణీకి ఇప్పటికే బ్యాంకుల నుండి 70 శాతం పైగా నగదు డ్రా చేయడం జరిగిందని కలెక్టర్ సిఎస్ కు వివరించారు. ప్రస్తుతం నెలకు 3000 నుంచి 4000 వేలకు పెంచిన పింఛను మొత్తం ప్రకారం జిల్లాలో నెలకు రు.162.42కోట్ల రూపాయలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సచివాలయ ఉద్యోగులు వారి పరిధిలో పింఛను పంపిణీ గృహాలకు సంబంధించి రూట్ మ్యాప్ ను సిద్ధం చేసుకుని, జులై ఒకటో తేదీన ఉదయం 6 గంటల నుంచి లబ్ధిదారులందరికీ వారి వెళ్ళవద్దే పింఛన్లు అందించుటకు చర్యలు తీసుకున్నామన్నారు. పింఛను పంపిణీ ధ్రువీకరణ పత్రాలు, రాష్ట్ర ముఖ్యమంత్రి గారి లేఖను ముద్రించి, పింఛనుదారులకు అందజేయుటకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ కొత్త వర్షన్ మొబైల్ యాప్ ఎంపీడీవోలు, పింఛన్ల పంపిణీ విధులు నిర్వహించే సిబ్బంది డౌన్లోడ్ చేసుకుని, బయోమెట్రిక్ పరికరాలను సిద్ధంగా ఉంచుకుని, ప్రతి ఒక్క ఉద్యోగి వారి లాగిన్ లో ఉన్న పింఛన్లు అన్ని సక్రమంగా పంపిణీ చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అన్ని ఎంపీడీవోలు, మునిసిపల్ కార్యాలయాలతో పాటు జిల్లా కేంద్రంలో కూడా కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేసి పింఛన్ల పంపిణీ ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిపిఓ, డి ఆర్ డి ఎ ఇంచార్జ్ పి డి నాగేశ్వర్ నాయక్ పాల్గొన్నారు.

# రాబోవు ఐదేళ్లలో కొత్త గుడివాడను రూపొందించడమే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ, **తెలంగాణ ముచ్చట్లు :** ఏలూరు రోడ్డులోనీ ప్రధాన డ్రైవ్ లో జరుగుతున్న డీ సిల్ట్ తొలగింపు పనులను ఎమ్మెల్యే రాము పరిశీలించారు.తమ స్వార్థం కోసం కొందరు వ్యాపారులు మున్సిపల్ డ్రెన్ ను పూర్తిగా పూడ్చి వేసేలా నిర్మాణాలు చేయడంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేసారు. మరోసారి ఇలాగే చేస్తే సదరు వ్యాపారులకు జరిమానా విధించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సిల్ట్ తొలగించాలని అధికారులను ఎం.ఎల్.ఎ.రాము కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ సమస్యను పరిష్కరించడానికి అధికార యంత్రాంగం తాము ఇంత కష్టపడుతుంటే, ఒకరిద్దరు వ్యక్తుల స్వార్థానికి సమస్య యధా స్థితికి రావడం బాధాకరమని డి సిల్ట్ ప్రక్రియ పూర్తయితే వర్షాలు కురిసిన రోడ్లపై నీరు నిలిచే పరిస్థితి ఉండదన్నారు. వ్యాపారులు కూడా అవగాహన కలిగి ఉంటూ డ్రైన్లలో చెత్త వెయ్యవద్దన్నారు.పట్టణంలోని అన్ని ప్రధాన డ్రైన్లలో సిల్ట్ తొలగింపు ప్రక్రియ వేగవంతంగా జరుగుతుందని, ప్రజల సహకారం ఉంటే మేము చేసే కృషితో మరింత సత్ఫలితాలు వస్తాయని, మన గుడివాడను బాగు చేసుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, పలువురు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



# సీఎం చంద్రబాబును కలిసిన ఎంఎల్ఏ ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, **తెలంగాణ ముచ్చట్లు :** ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడునుఉండవల్లిలోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై ముఖ్యమంత్రి తో ఆయన చర్చించారు.



# మంత్రి నారా లోకేష్ ను కలిసిన ఏంఎల్ఏ ఇంటూరి నాగేశ్వరావు

**తెలంగాణ ముచ్చట్లు :** రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ను ఉండవల్లిలో శనివారం కలిశారు.నియోజకవర్గ సమస్యలను ఎంఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరావుఆయన దృష్టికి తీసుకు వెళ్ళారు.




# జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

ఒంగోలు, **తెలంగాణ ముచ్చట్లు :** నగరం లో దక్షిణ బైపాస్ సెంటర్ దగ్గర లోని పాత జిల్లా పరిషత్ సమావేశ మందిరం లో జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశము లో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియాను అభినందించిన ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి

ఒంగోలు,**తెలంగాణ ముచ్చట్లు :** నగరంలోని ప్రకాశం భవనం లో ప్రకాశం జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలను చేపట్టిన తమిమ్ అన్సారియాను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి కలిసి అభినందించారు..

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# ఈవీఎంల జిల్లా గోదామును తనిఖీ చేసిన ఎన్నికల అధికారి, కలెక్టర్




మచిలీపట్నం,తెలంగాణ ముచ్చట్లు : త్రైమాసిక తనిఖీల్లో భాగంగా శనివారం మధ్యాహ్నం రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి ఎం ఎన్ హరేంధిర ప్రసాద్, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తో కలిసి కలెక్టరేట్లోని ఈవీఎంల జిల్లా గోదామును పరిశీలించారు. ఈవీఎం జిల్లా గోదామును వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో షట్టర్కు ఉన్న తాళాలు తెరచి గోదాము లోపల ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను వారు తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి అందులో వారు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు, ఈవీఎంల నోడల్ అధికారి నిత్యానందం, ఇంచార్జ్ ఆర్డిఓ శ్రీదేవి, భారత జాతీయ కాంగ్రెస్, సిపిఐ, బిజెపి, టిడిపి, జనసేన, సిపిఎం, బీఎస్పీ ప్రతినిధులు కొడాలి శర్మ, పి.వెంకట గజేంద్ర రావు, ఎల్ వెంకటేశ్వరరావు, బి వెంకన్న బాబు, బి సుబ్రహ్మణ్యం, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే వార్షిక సంవత్సరానికల్లా గుడివాడ ప్రజలకు ట్యాంకర్లతో పని లేకుండా సురక్షిత త్రాగునీరు అందిస్తాం

## -ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

## -పురపాలక సంఘ హెడ్ వాటర్ వర్క్స్ లో పర్యటించిన ఎమ్మెల్యే రాము







గుడివాడ, తెలంగాణ ముచ్చట్లు :గుడివాడ పట్టణం పెద ఎరుకుపాడులోని పురపాలక సంఘ హెడ్ వాటర్ వర్క్స్ లో అధికార యంత్రాంగంతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం పర్యటించారు.ముందుగా వాటర్ వర్క్స్ లోని 11 ఎం.ఎల్.డి. ప్లాంట్ క్లియర్ వాటర్ ఛాంబర్స్ ,ఫిల్టర్ బెడ్లు... కెమికల్ ల్యాబ్ లను ఎమ్మెల్యే పరిశీలించారు. పంపు హౌస్ మరియు ఇంజిన్స్ వాటి పనితీరును అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. అనంతరం కోటిన్నర నిధులతో నిర్మితమవుతున్న 12ఎం.ఎల్.డి ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మాణ పనులు పాత చెరువుకు గండి పడిన ప్రాంతాన్ని ఎమ్మెల్యే రాము పరిశీలించారు. 12ఎం.ఎల్.డి ప్లాంట్ నిర్మాణ పనులు ఆలస్యం, పాత చెరువు గండి, ఇతర సమస్యలపై గ్రీన్ ఛానల్ ఎండి రాజశేఖర్ తో ఎమ్మెల్యే రాము ఫోన్లో మాట్లాడారు. పురపాలక శాఖ మంత్రితో తాను వ్యక్తిగతంగా మాట్లాడతానని,ప్రజల నీటి సమస్యలను దృష్టిలో ఉంచుకొని గుడివాడలోని వాటర్ వర్క్ సమస్యల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు తీసుకోవాలని గ్రీన్ ఛానల్ ఎండికు, ఎమ్మెల్యే రాము చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ 2021లో పాత చెరువుకు గండి పడితే... కనీసం గండిని పూడ్చేందుకు గత ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం దారుణమని ఎమ్మెల్యే రాము ఆగ్రహం వ్యక్తం చేశారు. పాత చెరువు గండి పూడ్చి ఉంటే కొత్తచెరువుతో కలుపుకొని 90రోజులకు సరిపడా నీటి నిల్వలతో..... ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు వచ్చేది కాదని ఎమ్మెల్యే రాము అన్నారు. గత ప్రభుత్వ చేతకానితనంపై మాట్లాడటం అనవసరమని, చెరువుకి గండి పూడ్చడంతోపాటు చెరువు చుట్టూ రివిట్ మెంట్ ఏర్పాటు.... పాత, కొత్త చెరువులపై జంగిల్ క్లియరెన్స్ పనులను ఐదు నెలల్లో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే రాము ప్రకటించారు. గుడివాడ టౌన్ తో పాటుగా,టిడ్కో కాలనీ,శివారు కాలనీలకు ట్యాంకర్ల అవసరం లేకుండా మున్సిపల్ ట్యాపుల ద్వారా త్రాగునీరు అందించేందుకు ఇప్పటికే ప్రతిపాదనలు రూపొందించామని ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. సమస్యలను ఒక్కరోజులో పరిష్కరించలేమని గుడివాడ చుట్టుపక్కల 21 గ్రామాల్లో ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేలా ఫిల్టర్ బెడ్లు ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమవుతుందని... నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో ఒకే సిస్టం ద్వారా స్వచ్ఛమైన త్రాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే రాము అన్నారు. ఖజానా ఖాళీ అయినప్పటికీ,ఉన్న కొద్దిపాటి వనరులతో ముందుకు వెళుతున్నామన్నారు. గుడివాడ ప్రగతి కోసం తాము చేస్తున్న కృషిలో ప్రజలు భాగస్వామ్యులు కావాలని ఎమ్మెల్యే రాము పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే రాము పర్యటనలో మున్సిపల్ కమిషనర్ జి.బాలసుబ్రమణ్యం, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మున్సిపల్ ఎం.ఈ.విజయదుర్గ, డి.ఈలు ప్రవీణ్, రాజు, ఏఈ ప్రభాకర్, పలువురు టిడిపి నాయకులు, స్థానిక రైతులు, వాటర్ వర్క్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలకు పూర్వ విద్యార్థులు 30 వేలు వితరణ

దుత్తలూరు,తెలంగాణ ముచ్చట్లు : దుత్తలూరు జిల్లా ప్రజా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి 30 వేల రూపాయలు వితరణ చేశారు.1993 సంవత్సరం పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు అందరు కలసి ఆత్మీయ సమావేశం నిర్వహించారు.పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ప్రస్తుతం వాటర్ ట్యాంక్ నిర్మాణం కొరకు ముప్పై వేల రూపాయలు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులకు అందచేశారు .వంట గది నిర్మాణం కు తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో డబ్బు గొట్టు ఛిన్న మస్తాన్, కె.ఆదిలక్ష్మి,కంభం శ్రీనివాసులు రెడ్డి,తూమాటి పెంచల రెడ్డి,పెద్దిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి,తిమ్మప్పగారి శ్రీనివాసులు రెడ్డి,సింగవరపు కె.కృష్ణ ప్రసాద్,యనమల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు .

# ఎన్టిఆర్ భరోసా ఫించన్ల పంపిణీపై కలెక్టర్లతో సిఎస్ వీడియో సమావేశం





విజయవాడ,తెలంగాణ ముచ్చట్లు : రాష్ట్రంలో ఎన్టిఆర్ భరోసా ఫించన్ల పంపిణీపై శనివారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహిస్తు న్నారు.ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ జులై 1వ తేదీన 65 లక్షల 18వేల 496 మందికి గ్రామ,వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా ఇంటింట ఫించన్లు పంపిణీకి సంబంధించి 4 వేల 399.89 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందని తెలిపారు.అదే విధంగా ఫించన్ల పంపిణీకి ఇతర ఫంక్షన్ రీల సేవలను కూడా వినియోగించుకునేందుకు జిల్లా కలెక్టర్లు ఎంపిడిఓ,మున్సిపల్ కమీషనర్లకు తగు ఆదేశాలు జారీ చేయాలని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు. ఫించన్లు పంపిణీ ప్రక్రియను జిల్లా కలెక్టర్లు గంట గంటకూ పర్యవేక్షించాలని ఆదేశించారు. సోమవారం ఉదయం 6గం.లకు పింఛన్ల పంపిణీ ప్రారంభం కావాలని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ జూలై 1వ తేదీన 90 శాతానికి పైగా పింఛన్లు పంపిణీ పూర్తి చేయాలని సిఎస్ ఆదేశించారు.ఫించన్ల పంపిణీకి సంబంధించి ప్రభుత్వం బ్యాంకులకు విడుదల చేసిన మొత్తాన్ని శనివారం రాత్రిలోగా విత్ డ్రా చేసుకోవాలని సిఎస్ స్పష్టం చేశారు.ఎక్కడైనా ఏ బ్యాంకైనా డబ్బును శనివారం రాత్రికి ఇవ్వలేకుంటే అలాంటి బ్యాంకులు ఆదివారం తెరిచి ఉంచి సంబంధిత ఫించన్ మొత్తాన్ని ఇవ్వాలని బ్యాంకులకు సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ స్పష్టం చేశారు. ఈసమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్, యం.శివ ప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు. అలాగే వర్చువల్ గా ఆర్థిక శాఖ కార్యదర్శి కెవివి. సత్యనారాయణ,వివిధ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

# పవన్‌కళ్యాణ్ మూడు రోజులు పర్యటన

కాకినాడ, తెలంగాణ ముచ్చట్లు : రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ జూలై 1 నుండి మూడు రోజుల పాటు జిల్లాలో జరుపనున్న పర్యటనలకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం కలెక్టరేట్ కోర్టు హాలులో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటనకు చేపట్టవలసిన ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి జూలై 1 నుండి 3వ తేదీ వరకూ పిఠాపురం నియోజక వర్గంలోను, కాకినాడ లోను పర్యటిస్తారని తెలిపారు. ఆయన జూలై 1వ తేదీన గొల్లప్రోలు చేరుకుని, ఉదయం 10 గంటల నుండి 12-30 గంటల వరకూ విల్లాస్ సత్యకృష్ణ కన్వెన్స్ హాలులో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణకు అవసరమైన ప్రణాళిక, ఏర్పాట్లను చేపట్టాలని డిఆర్డిఏ పిడికి సూచించారు. జూలై 2వ తేదీ ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకూ ఉపముఖ్యమంత్రి డ్వామా, పంచాయితీ రాజ్, ఇరిగేషన్, ఫారెస్ట్, ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యూఎస్, జడ్పి, పర్యావరణ శాఖల అధికారులతో శాఖల వారీగా అమలౌతున్న కార్యక్రమాలు, చేపట్టవలసిన పనులపై సమీక్షిస్తారన్నారు. ఈ సమీక్షకు ఆయా శాఖల సమగ్ర సమగ్ర సమాచారంతో సంబంధిత అధికారులు హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. జూలై 3 వ తేదీ ఉదయం 10-45 గంటల నుండి మద్యాహ్నం 12 గంటల వరకూ ఉప్పాడ తీరంలో సముద్ర కోతకు గురైన ప్రాంతాలను సందర్శించి, తీర రక్షణకు చేపట్టవలసిన చర్యలపై అధికారులు, నిపుణులతో చర్చిస్తారన్నారు. ఉప్పాడ తీరం పూర్వం ఏ విధంగా ఉండేది, ప్రస్తుతం ఎలా ఉన్నది ఉపముఖ్యమంత్రికి వివరించేందుకు ఛాయాచిత్రాలు, మాప్ లను సందర్శన ప్రదేశంలో ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి, రెవెన్యూ అధికారులకు సూచించారు. 3వ తేదీ సాయంత్రం 4 గంటలకు పిఠాపురంలో నియోజక వర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేసేందుకు ఏర్పాటు చేసిన వారాహి సభలో పాల్గొంటారని, సభా ప్రాంతంలో ట్రాఫిక్ నియంత్రణ, ప్రజలకు త్రాగునీరు, అంబులెన్సులు తదితర ఏర్పాట్లను చేపట్టాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఈ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, డిఆర్ఓ డా.కె.తిప్పేనాయక్, డిఆర్డిఏ పి డి శ్రీ రమణి , డిపిఓ కె.భారతి సౌజన్య, డ్వామా పిడి ఎ.వెంకట లక్ష్మి,జడ్పి సిఈఓ శ్రీరామచంద్రమూర్తి, డిఎంహెచ్ఓ డా.జె.నరశింహనాయక్, డిఐపిఆర్ డి.నాగార్జున, కాకినాడ ఆర్డిఓ ఇట్ల కిషోర్, పెద్దాపురం ఆర్.డి.ఓ జె.సీతారామారావు, డిఎల్డిఓ కాకినాడ పి.నారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగిలో ప్రావీణ్యత ఉంటేనే తగిన గుర్తింపు లభిస్తుందని, సీనియరు ఉద్యోగుల నుండి ప్రతి విషయాన్ని అవగతం చేసుకోవాలి


## జిల్లా కలెక్టర్ సి.నాగరాణి

భీమవరం, తెలంగాణ ముచ్చట్లు : శనివారం జిల్లా కలెక్టరేటు వశిష్ట కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టరేటు మెజిస్టీరియల్ సూపర్డెంటు టి. ఏ. కృష్ణారావు పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో జిల్లా కలెక్టరు సి. నాగరాణి, జిల్లా జాయింటు కలెక్టరు సి.వి ప్రవీణ్ ఆదిత్యలు పాల్గొని పూల మాలలు,శాలువాలు కప్పి, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రెవిన్యూ శాఖలో సుదీర్ఘంగా 38 సంవత్సరాలు వివిధ హోదాలో పనిచేసి ఈ రోజున జిల్లా కలెక్టరేటు మెజిస్టీరియల్ సూపర్డెంటుగా పదవీ విరమణ చేయుట అభినందనీయం అని, వారి సేవలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఉద్యోగి నైపుణ్యత ఉంటేనే తగిన గుర్తింపు వస్తుందని, సీనియరు ఉద్యోగుల నుండి డ్రాఫింగు, రిపోర్టులు తయారు చేయడం తదితర విషయాలను జూనియర్లు శ్రద్ధగా నేర్చుకోవాలన్నారు.

# సినిమా న్యూస్



## వారం రోజులకే ఆసుపత్రిలో సోనాక్షి!




బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా-జహీర్ ఇక్బాల్ ప్రేమించి పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. కొన్నేళ్ల ప్రేమ బంధానికి పెద్దల్ని ఒప్పించి వివాహంతో ఫుల్ స్టాప్ పెట్టారు. దీంతో సోనాక్షి సెకెండ్ ఇన్నింగ్స్ ప్రారం భమైంది. కెరీర్ పరంగా అమ్మడు ఎలా ముందుకు సాగుతుంది? మునుపటిలా అదే దూకుడుతో కొనసా గుతుందా? ఏవైనా మార్పులు చేస్తుందా? అన్నది చూడాలి. అయితే తాజాగా సోనాక్షి సిన్హా ఆసుపత్రిలో కనిపించడం నెట్టింట చర్చనీయాశంగా మారింది. పెళ్లైన వారం రోజులకే సోనాక్షి భర్త ఇక్బాల్ తో ముంబైలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో కనిపించింది. దీంతో నెట్టింట ఆసక్తికర చర్చకు తెర తీసినట్లు అయింది. సోనాక్షి గర్భం దాల్చిందా? రెగ్యులర్ చెకప్ లో భాగంగా వచ్చిందా? అంటూ సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కానీ ఆ కాసేపటికే ఇదంతా తప్పుడు ప్రచారమని తేలింది. తండ్రి శత్రుఘ్ను సిన్హా రెగ్యులర్ చెకప్ కోసమే భర్తతో కలిసి వచ్చిందని బాలీవుడ్ మీడియాలో వార్తలొ స్తున్నాయి. నేరుగా ఆమె డాక్టర్లు తండ్రి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుని వెళ్లినట్లు సమాచారం. అలాగే ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండమని డాడ్ కి చెప్పినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సోనాక్షి బాలీవుడ్ లో రెండు సినిమాలు చేస్తోంది. అందులో కాకుడా ఇప్పటికే అన్ని పనులు పూర్తి చేసుకుంది. జులై 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే నిక్తారాయ్ అండ్ ది బుక్ ఆఫ్ డార్క్ నెస్ అనే మరో సినిమా చేస్తుంది. సోనాక్షి సౌత్ లోనూ ఇప్పటికే లాంచ్ అయిన సంగతి తెలిసిందే. సూపర్ స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా నటించిన లింగసినిమాలో నటించింది. కానీ ఆ సినిమా తర్వాత అమ్మడు మళ్లీ మరో సినిమా చేయలేదు.

## బ్యూటీ ఉత్పత్తుల వ్యాపారంలో సినీతారలు



తమదైన అందం ప్రతిభతో అత్యంత జనాకర్షణ కలిగిన తారలుగా ఏలిన కొందరు సొంతంగా కాస్మోటిక్స్ వ్యాపారంలో అడుగుపెట్టి కోట్లలో ఆర్జిస్తున్నారు. ఇటీవల డజను పైగానే నటీమణులు కొత్త సంస్థల్ని స్థాపించి వ్యవస్థాపకులుగా మారారు. ఆరోగ్య సంరక్షణ పరిశ్రమలోకి ప్రవేశించడమే గాక ప్రజలకు టిప్స్ ని అందిస్తున్నారు. ముఖ్యంగా చర్మ సంరక్షణ, అందం విషయంలో వారి ప్రభావాన్ని అభిరుచిని ప్రతిబింబించేలా ఉత్పత్తులను ప్రారంభించారు. అందం సంరక్షణ మార్గాలను ప్రారంభించిన కొందరు నటీమణుల జాబితాను పరిశీలిస్తే.. ఇందులో దీపిక పదుకొనే, నయనతార, ప్రియాంక చోప్రా, కత్రిన కైఫ్, కృతి సనోన్ లాంటి అగ్ర నాయికలు ఉన్నారు. శృంగార తార సన్నీలియోన్ సౌందర్య ఉత్పత్తుల రంగంలో రాణిస్తున్న సంగతి తెలిసిందే. పాపులర్ కథానాయిక దీపిక పదుకొనే ఇటీవలే విడదలైన బ్లాక్ బస్టర్ మూవీ 'కల్కి 2898 ఏడి'లో నటించింది. ఈ సినిమాలో దీపిక పాత్రకు, నటనకు అద్భుత స్పందన వచ్చింది. ద్రౌపది తరహా సస్పెన్స్ ఉన్న పాత్రలో మెప్పించిందంటూ నెటిజనుల్లో టాక్ నడుస్తోంది. దీపిక కేవలం నటి మాత్రమే కాదు.. వ్యాపారవేత్తగాను రాణిస్తోంది. దీపికా పదుకొణె 2022లో 82. అనే బ్యూటీ కేర్ బ్రాండ్ ని ప్రారంభించారు. 82 డిగ్రీల తూర్పున ఉన్న భారతదేశ రేఖాంశం నుండి ప్రేరణ పొందిన ఈ బ్రాండ్ స్వీయ-సంరక్షణ అభ్యాసాన్ని వెలుగులోకి తెచ్చింది. ప్రీమియం బ్రాండ్స్.. ఉత్తమ పనితీరు గల ఉత్పత్తులను అందించే సంస్థ ఇది. 82 పేరుతో ఇన్ స్టా యువతరంలో బాగా పాపులర్ అయింది. లేడీ సూపర్ స్టార్ నయనతార సెప్టెంబర్ 2023లో 9 పేరుతో తన చర్మ సంరక్షణ బ్రాండ్‌ను ప్రారంభించింది. దీనికోసం భర్త విఘ్నేష్ తో కలిసి కోట్లాది రూపాయల పెట్టుబడుల్ని సమకూర్చిందని కథనాలొచ్చాయి. నయన్ ప్రారంభిచిన ఉత్పత్తులలో సరసమైన చర్మ సంరక్షణ ఉత్పత్తులు ఉన్నాయి. నయనతార పేరుతోనే ఇన్ స్టాలో ఈ ఈ బ్రాండ్ కి విస్తృత ప్రచారం దక్కుతోంది. గ్లోబల్ ఐకాన్ ప్రియాంక చోప్రా జోనాస్ అనోమలీ అనే స్కిన్‌కేర్ బ్రాండ్‌ను ప్రారంభించింది. దీనిలో ఉత్పత్తుల శ్రేణి విశిష్ఠతను.. సుస్థిరత, సమగ్రతను ప్రచారంలో హైలైట్ చేస్తున్నారు. కత్రినా కైఫ్ 2019లో కే బ్యూటీని స్థాపించారు. క్లెన్సర్‌లు, మాయిశ్చరైజర్‌లు, మాస్క్‌లు వంటి చర్మ సంరక్షణ ఉత్పతులను మార్కెట్లోకి తెచ్చారు. క్లీన్ బ్యూటీ ఉత్పత్తులపైనా ఈ బ్రాండ్ దృష్టి సారించింది.కేబై కత్రినపేరుతో ఇన్‌స్టాలో ఇది పాపులరైంది. బాలీవుడ్ సహా టాలీవుడ్ లోను భారీ చిత్రాలలో నటించింది కృతి సనోన్. ఇటీవలే మిలీ చిత్రంలో నటనకు కృతికి జాతీయ అవార్డు దక్కింది. కృతి తన 33వ పుట్టినరోజున హైఫన్ ని ప్రారంభించింది. ఇది ఛర్మ సౌందర్య ఉత్పత్తులను మార్కెట్లో ప్రవేశ పెడుతోంది. ఈ బ్రాండ్ మూడు సరసమైన ధరల్లో అందుబాటులో ఉంటుంది. పెటా-సర్టిఫైడ్ వెజ్ ఉత్పత్తులను అందిస్తుంది. పేరుతోనే ఇన్ స్టాలో ఈ ఉత్పత్తుల ప్రచారం సాగుతోంది. వీరితో పాటు, పాపులర్ కథానాయికలు అనుష్క శర్మ, సోనమ్ కపూర్, సమంత రూత్, ఆలియా భట్ ప్రభు సహా చాలా మంది దుస్తుల వ్యాపారంలో తలమునకలుగా ఉన్న సంగతి తెలిసిందే. ఆలియా భట్ ఇటీవలే ముఖేష్ అంబానీ కుమార్తెతో కలిసి భారీ వ్యాపారంలోకి ప్రవేశించింది.

## రకుల్ థై షో కిల్లింగ్



షోస్టాపర్ మీనింగ్ తెలుసా? ఇదిగో ఇక్కడ రకుల్ ని చూస్తే మీకే స్పష్ఠంగా అవగతమవుతుంది. షోస్టాపర్ గా నిలవడం ఎలానో ఆధునిక ఫిట్నెస్ ఫ్రీకుల్లో రకుల్ కి తెలిసినంతగా ఇంకెవరికీ తెలీదేమో! ప్రతిసారీ అల్ట్రా స్టైలిష్ లుక్స్ తో కిల్ చేసే ఈ బ్యూటీ ఇప్పుడు మరోసారి హిందూస్తాన్ టైమ్స్ షోస్టాపర్స్ జాబితాలో అగ్రపథంలో నిలిచింది. తాజాగా షేర్ చేసిన హెచ్.టి.సిటీ షోస్టాపర్స్ ఫోటోషూట్ లో రకుల్ థై స్లిట్ ఎలివేషన్ తో ఆల్మోస్ట్ యూత్ ని కిల్ చేసిందని చెప్పాలి. మూడు ముక్కలతో డిజైన్ చేసిన బాటమ్ పీస్ రియల్టీ స్టన్నింగ్ అంటూ యూత్ ప్రశంసలు కురిపిస్తున్నారు. వైట్ కోట్ ఆభరణాలతో ఇన్నర్ లెస్ టాప్ ని ధరించిన తీరుపైనా విరుచుకుపడుతున్నారు. రకుల్ రియల్ స్టన్నర్ అంటూ కితాబిచ్చేస్తున్నారు. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. ఇక హెచ్.టి ఇంటర్వ్యూలో రకుల్ మాట్లాడుతూ.. తనకు వెనక్కి తిరిగి చూసుకునే అలవాటు లేదని వ్యాఖ్యానించింది. తన నటనా జీవితం ప్రారంభ అనుభవంతో మొదలైంది. కెరీర్ ప్రారంభించిన ఇన్నేళ్లలో ఒక్కో అడుగు వేస్తూ కొత్త ఎత్తులకు చేరుకుంది. నా ప్రయాణం 2013లో సరిగ్గా ప్రారంభమైంది. నేను వెనక్కి తిరిగి చూసే వ్యక్తిని కాదు.. ఇంకా చాలా చేయాల్సి ఉంది. దక్షిణాది సినిమాల్లో అత్యధిక మంది స్టార్స్‌తో కలిసి పని చేస్తున్నాను.. ఆ తర్వాత హిందీలో ఈరోజు పని చేస్తున్నా.. ఇంకా చేయాల్సింది చాలా ఉందని నేను భావిస్తున్నాను" అని వ్యాఖ్యానించింది. రకుల్ తాజా లుక్ కోసం సమకాలీన సాంప్రదాయ డిజైనర్ రూపంలో కనిపించింది.

## మ్యాగజైన్ కవర్‌పై మృణాల్ స్టన్నింగ్ లుక్




తనదైన అందం నటప్రతిభతో ప్రతిసారీ ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారుతోంది మృణాల్ ఠాకూర్. దుల్కార్ సరసన సీతారామం లాంటి బ్లాక్‌బస్టర్ చిత్రంలో నటించిన మృణాల్ ఆ తర్వాత నాని సరసన %-%హాయ్ నాన్న%-% చిత్రంలో నటించింది. ఇది కూడా మృణాల్ కెరీర్ లో బెస్ట్ హిట్ చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. ఇప్పుడు పాన్ ఇండియన్ సంచలనం కల్కిలోను మృణాల్ అవకాశం దక్కించుకోవడం యాధృచ్ఛికం. కానీ ఈ సినిమాలో అతిథి పాత్రలో మృణాల్ తళుక్కుమన్న తీరు అందరినీ ఆకట్టుకుంది. అమితాబ్ బచ్చన్, దీపికా పదుకొణె, ప్రభాస్, కమల్ హాసన్ లాంటి దిగ్గజాలు నటించిన చిత్రంలో మృణాల్ కి ఒక పాత్రలో అవకాశం దక్కింది. కల్కి విజయాన్ని నాగి బృందంతో కలిసి సెలబ్రేట్ చేసుకుంటున్న ఈ భామ.. సోషల్ మీడియాల్లో ఆ ఆనందాన్ని దాచుకోవడం లేదు. తాజాగా ది ఫేస్ మ్యాగజైన్ కవర్ పేజీ ముఖచిత్రంగా కనిపించింది. ఈ ఫోటోగ్రాఫ్ లో మృణాల్ ఎంతో బ్యూటిఫుల్ గా డ్యాషింగ్ గా కనిపిస్తోంది. మృణాల్ ట్రెడిషనల్ డిజైనర్ డీప్ పింక్ ఫ్రాక్ ధరించి ఎంతో అందంగా కనిపించింది. ఈ పింక్ ఫ్రాక్ కి కాంబినేషన్ గా మెడలో ఆభరణాలు ఆకట్టుకున్నాయి. ప్రస్తుతం ఈ అందమైన ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో వైరల్ గా మారింది. తాజా ఇంటర్వ్యూలో కల్కి ఆఫర్ గురించి మృణాల్ ముచ్చటించింది. కల్కి కోసం నన్ను సంప్రదించినప్పుడు %-%ఎస్%-% అని చెప్పడానికి ఒక్క క్షణం కూడా పట్టలేదు. నిర్మాతలు అశ్వనీదత్, స్వప్నా దత్, ప్రియాంకలపై నాకు అపారమైన నమ్మకం ఉంది.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.in "Mail I'd: telanganamuchatlu.in@gmail.com